ప్రజాశక్తి

బుధవారం 11 సెప్టెంబర్ 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు



గుంటూరు నిరసనలో పాల్గొన్న కార్మిక, రైతు, ప్రజాసంఘాల నాయకులు



నరసరావుపేట నిరసనలో పాల్గొన్న కార్మిక, రైతు, ప్రజాసంఘాల నాయకులు

ప్రాణ త్యాగాల ఉక్కుపై కేంద్రం వివక్ష

ప్రైవేటీకరణ ఆలోచన మానుకుని విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయాలి - కార్మిక, ప్రజా సంఘాల నిరసన

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వం సెయిల్‌లో విలీనం చేయాలని, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచే చర్యలు చేపట్టాలని, ప్రైవేటీకరణ విధానాలు విడనాడాలని అఖిల భారత కార్మిక సంఘాలు, రైతు సంఘాల సమన్వయ కమిటీల పిలుపు మేరకు మంగళవారం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నిరసనలు చేపట్టారు. గుంటూరు శంకర్ విలాస్ సెంటర్‌లో నిరసనకు ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎ.అరుణ్‌కుమార్, సిఐటియు తూర్పు కమిటీ ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి, ఎఐటియుసి రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.రాధాకృష్ణమూర్తి, ఎఐకెయస్ జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్షుడు కొల్లి రంగారెడ్డి, కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, ఎపిఎఫ్‌టియు నాయకులు కె.కోటయ్య మాట్లాడారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ఆర్‌డిఒ కార్యాలయం వద్ద నిరసనలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గుంటూరు విజయ్‌కుమార్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడారు. కేంద్రం విశాఖ స్టీల్‌ప్లాంట్ ఉత్పత్తిని తగ్గించే ప్రయత్నం చేస్తోందని, స్టీల్ ప్లాంట్‌కు గనులు కేటాయించకుండా వివక్షత చూపిస్తోందని నాయకులు విమర్శించారు. ఆంధ్రులు ప్రాణత్యాగాలు, పదవీ త్యాగాలతో పోరాడి సాధించుకున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నేడు బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. రాష్ట్రంలో ఉన్న ఏకైక భారీ పరిశ్రమ విశాఖ స్టీల్ ప్లాంట్ అని, దేశంలోని అన్ని స్టీల్‌ప్లాంట్లకు గనులు కేటాయించిన కేంద్రం విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు మాత్రం గనులు కేటాంచకపోవటం అన్యాయమని అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమను అమ్మేది ఎవరు కొనేది ఎవరు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు పరిరక్షణకు నేటికి 1308 రోజుల నుండి ఉద్యోగుల, కార్మికులు పోరాటం చేస్తున్నా ప్రైవేటీకరణ ▶ 2లో

రేపు గుంటూరు జిల్లాకు కేంద్ర బృందం

పెదకాకాని, మంగళగిరి, తాడేపల్లి, తుళ్లూరులో పర్యటన - నష్టం అంచనాలను సిద్ధం చేసిన యంత్రాంగం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో కురిసిన అతి వర్షాలు, వరదలతో ముంపునకు గురైన ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వ అధికార బృందాలు గురువారం జిల్లాలో పర్యటించనున్నాయి. గురువారం ఉదయం 9 గంటలకు గుంటూరు కలెక్టర్ కార్యాలయం, 9.40కి పెదకాకాని, 10 గంటలకు వెంకట కృష్ణాపురం, 11.15 మంగళగిరి, 11.50కి తాడేపల్లి, 12.20కి వెంకటపాలెం ప్రాంతాలను సందర్శించి విజయవాడ చేరుకుంటారని అధికారులు తెలిపారు. పెదకాకానిలో ముంపునకు గురైన వెంకటకృష్ణాపురం, తంగెళ్ళమూడి, ఉప్పలపాడు, తాడేపల్లి మహానాడు ప్రాంతం, తుళ్లూరు మండలం వెంకటపాలెం లో ముంపు ప్రాంతాలను పరిశీలించనున్నారు. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కేంద్ర బృందం పర్యటన నేపథ్యంలో అధికారులు హడావిడిగా మంగళవారం సాయంత్రం కల్లా నివేదికలను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. కలెక్టర్ నివేదికను ప్రభుత్వానికి పంపారు. జిల్లాలో 83 వేల ఎకరాల్లో వ్యవసాయ పంటలకు నష్టం వాటిల్లిందని నివేదికలో పేర్కొన్నారు. 9000 ఎకరాల్లో ఉద్యాన పంటలకు నష్టం జరిగింది. కేంద్ర బృందం పర్యటన నేపథ్యంలో వ్యవసాయ, ఉద్యాన పంటల నష్టాలను నాలుగు రోజుల క్రితమే ప్రాథమికంగా రూపొందించిన అంచనాలనే ఖరారు చేశారు. పొలాల్లో నీళ్ల కొనసాగుతున్నప్పటికీ నష్టం అంచనాలకు అవాంతరాలు ఏర్పడుతున్న ప్రాథమిక ▶ 2లో



సునీల్ మృతదేహంపై పడి విలపిస్తున్న తల్లి, ఇన్‌సెట్‌లో మృతులు సునీల్, సంతోష్ (ఫైల్ ఫొటోలు)

ఈతకెళ్లి మృత్యువాత

కాల్వలో దూకి బాలుడు, యువకుడు దుర్మరణం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ పిల్లలను అల్లారుముద్దుగా పెంచుకుంటున్న కుటుంబాల్లో ఈత సరదా విషాదం నింపింది. వినుకొండ మండలం పేర్లపాడుకు చెందిన పసుమర్తి నాగయ్య, బాలమ్మ దంపతులకు ఇద్దరు కుమారులతో నరసరావుపేట పట్టణం బాలయ్య నగర్‌లోని ఒక అపార్ట్‌మెంట్‌లో వాచ్‌మెన్‌గా ఉంటూనే కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పెద్ద కుమారుడు సంతోష్ (22) కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూ తండ్రితో పనులకు వెళుతుంటాడు. రొంపిచర్ల మండలం మునమాకకు చెందిన వెంకాయమ్మ, వెంకటేశ్వర్లు దంపతులు కూలి పనులు చేసుకుంటూ నరసరావుపేట పట్టణంలోని రామిరెడ్డిపేటలో నివాసం ఉంటున్నారు. వీరికి కుమారుడు ▶ 2లో



మాట్లాడుతున్న ఎమ్మెల్యే బి.రామాంజనేయులు

పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

'గ్రామ పంచాయతీల సమగ్రాభివృద్ధి-కార్మికుల సమస్యలు'పై సదస్సులో వక్తలు

వార్త మెయిన్ పేజీలో

రూ.13.68 లక్షల ఎరువులు స్వాధీనం

8లో



సాగర్‌కు మళ్లీ వరద ఉధృతి

2,78,905 క్యూసెక్కుల రాక - 26 గేట్ల ద్వారా నీటి విడుదల

ప్రజాశక్తి - విజయపురిసౌత్

ఎగువ నుండి వరద ఉధృతి పెరగటంతో మంగళవారం నాగార్జునసాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 2,09,248 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఉదయం 12 గేట్ల ద్వారా కొనసాగిన నీటి విడుదల ఎగువ నుండి ఒక్క సారిగా వరద ప్రవాహం పెరగటంతో మధ్యాహ్నానికి క్రమంగా గేట్లను పెంచుకుంటూ మొదట 20 గేట్లు, సాయంత్రానికి 26 గేట్ల ద్వారా నీటి విడుదలను కొనసాగిస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుండి 2,78,905 క్యూసెక్కుల నీరు సాగర్ జలాశయానికి చేరుతోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులకు కాగా ప్రస్తుతం 589.50 అడుగుల వద్ద నీరు నిల్వ వుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా ప్రస్తుతానికి 310.5510 టీఎంసీల నిల్వ ఉంది. ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 29,313 క్యూసెక్కులు, కుడి కాల్వ ద్వారా 8067 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 2210 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కులు, లో లెవల్ కెనాల్ ద్వారా 600 క్యూసెక్కులు మొత్తంగా రిజర్వాయర్ నుండి మొత్తం 2,51,238 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు.

రేపు గుంటూరు జిల్లాకు కేంద్ర బృందం

(మొదటి పేజీ తరువాయి)

అంచనాలను తుది అంచనాలుగా ఖరారు చేశారు. భారీ వర్షాలకు 11 మండలాల పరిధిలో 25 గ్రామాలు, నాలుగు పట్టణాలకి చెందిన భారీ వర్షాలకు 75 వేల 153 మంది ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. మొత్తం 13801 ఇళ్లు దెబ్బతిన్నాయని అంచనా వేశారు. భారీ వర్షాలకు జిల్లాలో ఏడుగురు మృతి చెందినట్లు నివేదికలో పేర్కొన్నారు. వీరికి ఒక్కొక్కరికి రూ. 35 లక్షల పరిహారం ఇచ్చారు. 44 పశువులు చనిపోయాయి. 186 పశువులు గల్లంతయ్యాయి. 12 గొర్రెలు, 20052 కోళ్లుకూడా మృతి చెందాయి. ముంపులో కొట్టుకుపోతున్న 84 మందిని ఎన్డీఆర్ బృందాలు కాపాడాయని నివేదికలో పేర్కొన్నారు. 42 బోట్లు, రెండు లాంచీల ద్వారా 3091మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. 7365 మందిని 43 పునరావాస శిబిరాలకు తరలించామని తెలిపారు. అలాగే ఆర్అండ్ బికి చెందిన 303 కిలో మీటర్ల రహదారులు దెబ్బతిన్నాయని, వీటి తక్షణ మరమ్మతుల కోసం రూ. 16.09 కోట్లు, దెబ్బతిన్న రహదారుల కోసం రూ.142 కోట్లు అవసరమని నివేదికలో తెలిపారు. అలాగే పంచాయతీరాజ్ శాఖలో 280 కిలోమీటర్ల రోడ్లు దెబ్బతిన్నాయని ఇందు కోసం రూ. 72.47 కోట్ల అవసరమని నివేదికలో కోరారు. మున్సిపాలిటీలకు సంబంధించి 42 కిలోమీటర్ల రోడ్లు దెబ్బ తిన్నాయని తెలిపారు.

ప్రాణ త్యాగాల ఉక్కుపై కేంద్రం వివక్ష

(మొదటి పేజీ తరువాయి)

ఉపసంహరించుకునే దిశగా కేంద్రం ఆలోచన చేయకపోవడం దుర్మార్గమన్నారు. స్టీల్ ఫ్యాక్టరీ ద్వారా ప్రత్యక్షంగా 40 వేల మంది ఉద్యోగులు పరోక్షంగా లక్షల మందికి పైగా ఉపాధి పొందుతున్నారని గుర్తు చేశారు. కేంద్ర గనుల శాఖ మంత్రి విశాఖ ప్లాంట్‌ను సందర్శించి ప్లాంటును ప్రైవేటుపరం చేసే ఉద్దేశం లేదని ప్రకటన చేయటం, ఢిల్లీ వెళ్లి ప్రధానితో మాట్లాడి నిధులు కేటాయిస్తామని ప్రకటించారని, అయినా కేంద్ర ప్రభుత్వం విధానాలలో ఎలాంటి మార్పూ రాలేదని అన్నారు. స్టీల్‌ప్లాంట్ విషయంలో టిడిపి, జనసేన, వైసిపి కూడా దోబూచులాడుతున్నాయన్నారు. తక్షణమే ప్రైవేటీకరణ విధానాలు విడనాడి, గనులు కేటాయించాలని, లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ అంశంపై రాష్ట్రంలోని ప్రజలంతా కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. గుంటూరు నిరసనలో వివిధ సంఘాల నాయకులు ఎంఎ చిష్టీ, బి.ముత్యాలరావు, బి.సత్యనారాయణ, పి.శివాజీ, జగన్నాథం, విటల్‌రెడ్డి, కె.శ్రీధర్, ఎస్‌కె.సలీం, ఎం.హనుమంతరావు, వలి పాల్గొన్నారు. నరసరావుపేటలో షేక్ సిలార్ మసూద్, డి.శివకుమారి, జి.మల్లీశ్వరి, కె.రామారావు, సాయికుమారి, నిర్మల, మాధవి, ఎం.రాంబాబు, నాగేశ్వరరావు మస్తాన్‌వలి, మల్లయ్య, నవీన్ పాల్గొన్నారు.

ఈతకెళ్లి మృత్యువాత

(మొదటి పేజీ తరువాయి)

సునీల్ (9), కుమార్తె ఉన్నారు. ఈ రెండు కుటుంబాలవారూ సమీప బంధువులు కావడంతో సంతోష్, సునీల్, మరికొందరు మంగళవారం సాయంత్రం పట్టణ సమీపంలో పాలపాడు రోడ్డులో గల లింగంగుంట్ల మేజర్ కాల్వ వద్దకు ఈతకు వెళ్లారు. ముందుగా సునీల్ కాల్వలోకి దూకడంతో ఉధృతికి కొట్టుకుపోయాడు. ఇది గమనించిన సంతోష్ కాల్వలోకి దూకి సునీల్‌ను కాపాడే ప్రయత్నంలో అతనూ కొట్టుకుపోయాడు. ఇది చూసిన మిగతావారు పెద్దగా కేకలు వేయండం, అటుగా వెళ్తున్నవారూ గమనించడంతో పోలీసులకుసమాచారం అందించారు. రూరల్ పోలీసులు, మృతుల కుటుంబీకులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. 20 నిముషాలకుపైగా గాలించిన అనంతరం ఘటనా స్థలికి అర కిలోమీటరు దూరంలో మృతదేహాలు కనిపించాయి. వీటిని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు. మృతుడు సంతోష్‌కు తల్లిదండ్రులు, సోదరునితోపా భార్య చరిత ఉండగా ప్రస్తుతం ఆమె ఐదు నెలల గర్భిణి, మరో మృతుడు సునీల్ రామిరెడ్డిపేటలోని ప్రభుత్వ పాఠశాలలో ఒకటో తరగతి చదువుతుండగా ఒక సోదరి ఉంది.

వరద బాధితులకు బాసటగా రోటరీ క్లబ్

ప్రజాశక్తి-తెనాలి

సామాజిక బాధ్యత, సేవా దృక్పదం కలిగిన సంస్థల్లో ప్రధాన మైంది రోటరీ క్లబ్. ప్రకృతి విలయతాండవం చేసినపుడు ఆపన్న హస్తం కోసం ఎదురు చూసే బాధితులకు ఓ శాశ్వత చిరునామాగా నిలుస్తుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరదలకు ముంపుకు గురైన గ్రామాల్లో ప్రస్తుతం రోటరీ క్లబ్ బృందం విస్తృతంగా పర్యటిస్తోంది. ముంపు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించటం మొదలు వారికి నిత్యావసర సరకులు, దుస్తులు, వంట పాత్రలు పంపిణీ చేస్తోంది. అవసరమైన చోట బాధితులకు అల్పాహారం, భోజప సదుపాయంతోపాటు పునరావాస కేంద్రాల్లో వైద్య శిబిరం నిర్వహణకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తోంది.



కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో నిత్యావసరాల కిట్లు పంపిణీ చేస్తున్న రోటరీ గరవ్నర్ ఎస్‌వి రాంప్రసాద్, రోటరీ బృందం

రూ.25 లక్షల నిత్యావసర కిట్లు పంపిణీ

రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్ చౌదరి ఆదేశాల మేరకు పిడుగురాళ్ల క్లబ్ చొరవతో జిల్లాలోని 23 క్లబ్బుల బృందం ఏకమైంది. ముంపుకు గురైన కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో 10 గ్రామాలకు చెందిన బాధితులను ఆదుకునేందుకు దాదాపు రూ.25 లక్షల విలువైన నిత్యావసర సరకుల కిట్లను సిద్ధం చేసి, డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎలక్ట్ ఎస్‌వి రాంప్రసాద్, ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ తాళ్ల రాజశేఖరరెడ్డి, డాక్టర్ విష్ణు ద్వారా పంపిణీ చేశారు. కృష్ణానది పరీవాహక లంక గ్రామాల్లో ముంపు బాధితులు ఆశ్రయం పొందుతున్న తూములూరులోని పునరావాస కేంద్రంలో బాధితులకు భోజనాన్ని సమకూర్చారు. వెల్లటూరు పరిసర ప్రాంత లంక గ్రామాల్లో బాధితుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో రూ.25 వేల మందులను వెల్లటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందానికి అందించారు. విజయవాడలో ముంపుకు గురైన ప్రాంతాల్లోనూ రోటరీ బృందం సాయం అందిస్తోంది. ఆయా కార్యక్రమాల్లో రోటరీ క్లబ్ తెనాలి అధ్యక్ష, కార్యదర్శులు ఈదర శ్రీనివాసరావు, దేవయజ్ఞం మురళీకృష్ణ, ఇంటర్ క్లబ్‌రిలేషన్ జోనల్ చైర్ ఈదర వెంకట పూర్ణచంద్, గుత్తా వెంకటరత్నం, కన్నెగంటి మురళీకృష్ణ, డాక్టర్ దూళిపాళ్ళ రవీంద్ర నాథ్, జివి నారాయణ, చేతన్‌రాజ్ కొఠారి, పావులూరి రాంబాబు, ఆలపాటి వెంకట్రామయ్య, రాజశేఖర్‌రెడ్డి, గుమ్మడి ప్రసాద్, ఆలపాటికిరణ్ చౌదరి, కాకుమాను ఉపేంద్ర, జాస్తి నరేంద్ర, మల్లాది అర్జున్, కుర్రా శ్రీనివాసరావు, వేంపాటి హరిప్రసాద్ చురుగ్గా పాల్గొంటున్నారు.



విధులు బహిష్కరించి నిరసన తెలియజేస్తున్న కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు

విధులు బహిష్కరించిన కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు

ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవో 115ను రద్దు చేయాలని డిమాండ్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కాంట్రాక్టు స్టాఫ్ నర్సులకు నష్టం కలిగించే జీవో 115ను తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నర్సులు సత్తెనపల్లి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో మంగళవారం విధులు బహిష్కరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 12 వేలమంది కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు ఉన్నారని, కరోనా కష్టకాలంలో పనిచేసిన స్టాఫ్ నర్సులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. 2010 తర్వాత నుండి నేటి వరకు రెగ్యులరైజెషన్ ప్రభుత్వం చేపట్టలేదని, అయినా కాంట్రాక్ట్ పద్ధతిలోనే విధులు నిర్వహిస్తున్నామని చెప్పారు. మూడున్నరేళ్ల నర్సింగ్ కోర్స్, 15 ఏళ్ల అనుభవం ఉన్న స్టాఫ్ నర్స్‌లను పర్మినెంట్ చేయకపోవడం దారుణమన్నారు. ఆరు నెలల శిక్షణ మాత్రమే ఉన్న ఎఎన్ఎం లకు శాశ్వత నియామకాలు చేపట్టే విధంగా జీవో 115ను ప్రభుత్వం తీసుకొచ్చిందని, ఇది సరికాదని అన్నారు. తమను రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. అనంతరం జీవో ప్రతులను దహనం చేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ బి.లక్ష్మణరావుకు వినతిపత్రం అందజేశారు. నర్సింగ్ సిబ్బంది కమలారాణి, ప్రసన్న కుమారి, మల్లేశ్వరి, టిఎస్-ఎస్ కుమారి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

టెయిల్ పాండ్‌లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం

ప్రజాశక్తి - రెంటచింతల

మండలంలోని సత్రశాల వద్ద కృష్ణా నదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో సోమవారం అర్ధరాత్రి 12 గంటల వరకు 0.2678 ఎంయుల విద్యుత్‌ను ఉత్పత్తి చేసినట్లు ఎస్ఇ వెంకటరమణ తెలిపారు. 13 రేడియల్ క్రస్ట్ గేట్లను 3.5 మీటర్ల మేర ఎత్తి పులిచింతలకు 2,37,406 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రిజర్వాయర్లో 75.23 మీటర్ల మేర నీరు ఉండగా ఇది 6.895 టీఎంసీలకు సమానం.

పౌష్టికాహారంపై అవగాహన

ప్రజాశక్తి - వినుకొండ

పెదకంచెర్ల ఎంపీపీ పాఠశాల వద్ద మంగళవారం పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. సూపర్వైజర్ కె.శ్రీలత అధ్యక్షత వహించి మాట్లాడుతూ పౌష్టికాహారంతో పాటు మునగాకుతో రక్తహీనతను నివారించవచ్చని చెప్పారు. గర్భిణులకు, బాలింతలకు, ఎదిగే పిల్లలకు ప్రభుత్వం పౌష్టికాహారాన్ని అందిస్తోందని, వీటి వల్ల రక్తహీనత లోపాన్ని నివారించొచ్చని చెప్పారు. అప్పుడే పుట్టిన పిల్లలకు డబ్బా పాలు కాకుండా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల అనారోగ్యం పాలు గురికాకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవాలని సూచించారు. అనంతరం వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. హెచ్ఎం పి.శివకుమారి, కాసింబి, జివిఎల్ తార, నాగిని, అంగన్వాడీ టీచర్లు జి.కృష్ణకుమారి, జె.అరుణకుమారి, కె.నాగమల్లేశ్వరి, ఎ.ఝాన్సీ రాణి పాల్గొన్నారు.

చచ్చే ధైర్యాన్ని ఎదుర్కోవడంలో చూపాలి..

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలో తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), వ్యవస్థాపకత అభివృద్ధి సెల్ ఆధ్వర్యంలో ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ఆత్మహత్యల నివారణ-మాదకద్రవ్యాల వినియోగం-అనర్థాలు అనే అంశంపై మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. ప్రముఖ మానసిక వైద్యు నిపుణులు డాక్టర్ ఎ.సతీష్, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజరాజేశ్వరి ముఖ్య అతిథులుగా హాజరై పలు అంశాలపై వివరించారు. విద్యార్థులు, యువతలో ఆత్మహత్యలకు గల కారణాలు, వాటిని నియంత్రించే పద్ధతులు, మాదక ద్రవ్యాల వినియోగం కలిగే అనర్థాలను వివరించారు. కళాశాల కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, ప్రిన్సిపల్ డాక్టర్ వైవి నారాయణ మాట్లాడుతూ యువత కొన్ని సందర్భాల్లో క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, ఆత్మహత్య చేసుకోవాడానికి ఉన్న ధైర్యం సమస్య పరిష్కారంపై దృష్టి సారిస్తే విజయం సాధిస్తారని సూచించారు. తిరుమల ఇంజినీరింగ్ కళాశాలలో అనుభవం కలిగిన అధ్యాపకులచే నాణ్యమైన విద్య బోధనతోపాటు విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు సానుకూల దృక్పథంతో ఆలోచించాలని, లక్ష్యాల సాధనకు పట్టుపదలతో కృషి చేసి జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడాలని చెప్పారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కన్వీనర్లు డాక్టర్ క్రాంతికుమార్, డి.హనుమంతరావు, సిహెచ్ నాగేశ్వరరావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.



వైద్యులను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ వైవి. నారాయణ



చలపతిలో డాక్టర్ శ్రీరమ్యను సన్మానిస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు



జిజిహెచ్‌లో మాట్లాడుతున్న డాక్టర్ వి.వెంకటకిరణ్

ఆత్మహత్యల నివారణపై జిజిహెచ్, చలపతిలో అవగాహన సదస్సులు

ప్రజాశక్తి-గుంటూరు

కౌమార దశలో యువత ఎక్కువ మంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ వి.వెంకటకిరణ్ తెలిపారు. మంగళవారం ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా జిజిహెచ్‌లో 21వ వార్డులో యువకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ వెంకట్‌కిరణ్ మాట్లాడుతూ యువత చదువుల నిమిత్తం కుటుంబ సభ్యులకు దూరంగా ఉండటంతో చెడు వ్యసనాలకు బానిసలు అవుతున్నారన్నారు. మత్తుపదార్థాలు, మద్యం, ధూమపానం అలవాటు చేసుకుంటు న్నారన్నారు. చిన్న వయస్సులోనే సెల్‌ఫోన్‌కి ఆకర్షితులు అవుతున్నారన్నారు. చదువులో వెనుకబాటు తనం, ఉద్యోగం లేకపోవడంతో యువత ఎంతో మానసికంగా ఆందోళనకు గురవుతున్నారన్నారు. క్రీడలకు దూరంగా ఉండటం వల్ల యువత శక్తి సామర్థ్యాలు కోల్పోయి జీవితంలో ఏమీ సాధించలేమనే భావనలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. ఇంజినీరింగ్, డాక్టర్ విద్య చదివినా మానసికంగా ఎదగలేకపోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. తల్లితండ్రులు పిల్లల ప్రవర్తన పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలన్నారు. మానసిక సమస్యలున్న వారికి స్థానిక జిజిహెచ్‌లో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండి వారికి అవగాహన కల్పించి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు ఎస్.ప్రసాద్ , సాయికిరణ్, రత్న కిషోర్, సాయికృష్ణ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు :లాంలోని చలపతి ఫార్మసీ కాలేజీలో మంగళవారం ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినం సందర్భంగా ఆత్మహత్యల నివారణపై అవాహన కార్యక్రమం నిర్వహించారు. మానస మాస్పిటల్ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఐ.శ్రీరమ్య ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎంతో మంది డిప్రెషన్, మానసిక ఒత్తిడి వల్ల వారి ఆలోచనలను భావాలను సరైన క్రమంలో పెట్టలేక నిరుత్సాహం, నిరాశ, నిస్సహాయతకు గురి అవుతూ ఉంటారన్నారు. ఇది వారి జీవన నాణ్యతను తగ్గింస్తుందని, వారి దైనందిన జీవితాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుందన్నారు. డిప్రెషన్ ఆత్మహత్యల కారణాలలో ప్రధానమైనదని చెప్పారు. ఇటువంటి వారు సాధారణంగా ఉత్సాహం లేకపోవటం, ఆహారం, నిద్రలో మార్పులు, నిరాశ, అలసట, శక్తి తగ్గుదల వంటి లక్షణాలతో బాధపడుతూ ఉంటారన్నారు. ఈ లక్షణాలు తీవ్రస్థాయికి చేరినప్పుడు తమ జీవితంపై నియంత్రణ కోల్పోయి ఆత్మహత్య ఆలోచనలు చేయటం ప్రారంభిస్తారన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మానసిక వైద్యులు, కౌన్సిలర్లు పాత్ర కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు. ఇందులో భాగంగా డీప్ ట్రాన్స్‌క్రానియల్ మ్యాగ్నటిక్ స్టిములేషన్ మానసిక ఒత్తిడి చికిత్సలో ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇది మెదడులోని ప్రీ ఫ్రంటల్ కార్టెక్స్ అనే భాగాన్ని ప్రేరేపించి భావోద్వేగ నియంత్రణకు బాధ్యత వహిస్తుందన్నారు. చికిత్సలు, మందులు పనిచేయని సందర్భాలలో ఈ పద్ధతి చక్కని ఫలితాలు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు, పాల్గొన్నారు.



168 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని తిమ్మాపురంలో జాతీయ రహదారి పక్కన ఉన్న విజయా కాటన్ మిల్లులో దింపుతున్న 168 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తహశీల్దార్ విజయశ్రీ, రెవెన్యూ సిబ్బంది ముందస్తు సమాచారంతో మంగళవారం దాడి చేసి పట్టుకున్నారు. లారీలో 132 క్వింటాళ్ల బియ్యం, 36 క్వింటాళ్ల నూకలు ఉన్నట్లు లెక్క తేల్చారు. బియ్యాన్ని సొలసకు చెందిన కిలారు వీరాంజనేయప్రసాద్ అక్కడికి తరలించినట్లు అధికారులు వెల్లడించారు. నిందితుడిపై కేసు నమోదు చేసి బియ్యాన్ని పౌరసరఫరాల శాఖ అధికారులకు అప్పగించనున్నట్లు తెలిపారు. అక్రమ వ్యాపారంలో భాగంగా వీరాంజనేయప్రసాద్ విజయా కాటన్ మిల్లును లీజుకు తీసుకున్నాడు. మిల్లులో బియ్యం పాలిష్ చేయటానికి, నూకలుగా మార్చటానికి యంత్ర సామగ్రిని ఏర్పాటు చేసుకున్నాడు. చుట్టు పక్కల ప్రాంతాల్లో అక్రమంగా కొనుగోలు చేసిన రేషన్ బియ్యాన్ని మిల్లులో పాలిష్ చేసి బహిరంగ మార్కెట్లో అధిక ధరకు విక్రయిస్తున్నాడని అధికారులు తెలిపారు.

చెక్కు బౌన్స్ కేసులో ఏడాది జైలు

ప్రజాశక్తి - మంగళగిరి

చెక్కు బౌన్సు కేసులో నిందితునికి ఏడాది జైలుశిక్ష రూ.5,50,000 కాంపెన్సేషన్ పిర్యాదుదారునికి చెల్లించాలంటూ మంగళగిరి ఆడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె సురేష్ బాబు మంగళవారం తీర్పు చెప్పారు. ఫిర్యాది మంగళగిరికి చెందిన వడితే నరేష్ వద్ద కొల్లిపర నివాసి ప్రస్తుతం బాపట్ల సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్లో సబార్డినేట్గా పని చేస్తున్న తూమాటి పీటర్ 2019 సెప్టెంబర్ ఆరో తేదీన రూ. 4లక్షలు కుటుంబ ఖర్చుల నిమిత్తం తీసుకుని అనంతరం 2021లో రూ.5.50,000 లు చెల్లించే విధంగా చెక్కు ఇచ్చారు. ఫిర్యాది నరేష్ తన చెక్కును మంగళగిరి ఎస్‌బిఐలో వేయగా నగదు లేవని రావడంతో ఫిర్యాది చట్ట ప్రకారం పీటర్ పై చర్యలు తీసుకుంటూ మంగళగిరి కోర్టులో కేసు దాఖలు చేశారు. ఈ కేసు ఇటీవల ఆడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో విచారణకు రాగా వాదోపవాదాల అనంతరం నిందితుడైన పీటర్‌కు ఏడాది జైలుశిక్ష రూ.5,50,000 కాంపెన్సేషన్ చెల్లించాలంటూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. అప్పీలుకు నెల రోజుల గడువు ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

వరద ప్రాంతాల్లో విజ్ఞాన్ విద్యార్థుల సర్వే

ప్రజాశక్తి-గుంటూరు

వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీకి చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు విజయవాడలోని వరద ప్రాంతాల్లో వరుసగా నాలుగవ రోజు వరద సహాయక సర్వేలో పాల్గొన్నారని వర్సిటీ వీసీ కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు.వర్సిటీకి చెందిన 300 మంది విద్యార్థులు ఐదు గ్రూపులుగా విడిపోయి విజయవాడ నగరంలోని వాంబే కాలనీ రోడ్, శాంతి నగర్, డిస్నీ లాండ్ రోడ్, పైపుల్ రోడ్, అజిత్ సింగ్ నగర్, అంబేద్కర్ ఇన్నర్ రింగ్ రోడ్, ప్రకాష్ నగర్, రాజీవ్ నగర్, ఫైర్ స్టేషన్ రోడ్, సుందరయ్య నగర్, తోట వారి వీధి, సింగ్ నగర్, వడ్డెర కాలనీ, పిఎన్టి నగర్ కాలనీలో ప్రభుత్వం నుంచి అందుతున్న సహాయ కార్యక్రమాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే అనే విషయాలపై సర్వే నిర్వహించి ప్రభుత్వం అందించిన గూగుల్ లింక్‌లో అప్డేట్ చేస్తున్నారని పేర్కొన్నారు. కొంతమంది విద్యార్థులు వివిధ ప్రాంతాల నుంచి లారీల్లో వచ్చిన ఆహార పదార్థాలను ట్రాక్టర్స్‌లోకి అన్‌లోడింగ్ చేయించి



సమీప ప్రాంతాల్లోని ప్రజలకు అందించడంలో సహాయపడ్డారన్నారు. సహాయక చర్యల్లో పాల్గొన్న విద్యార్థులను విజ్ఞాన్స్ చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య తదితరులు అభినందించారు.



తహశీల్దార్‌కు సన్మానం

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి తహశీల్దార్ సీతారామయ్యకు మంగళవారం డీలర్స్ అసోసి యేషన్ నాయకులు శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ దార్ల బ్రహ్మానందరావు మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్‌ను మర్యాద పూర్వకంగా కలిసినట్లు చెప్పారు. ప్రజలకు సేవలు అందించే దాంట్లో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు.

సీసీ కెమెరాల వితరణ

ప్రజాశక్తి దుగ్గిరాల : గ్రామంలో శాంతి భద్రతలు పరిరక్షిం చడానికి మండలంలోని పెద్ద కొండూరు గ్రామానికి చెందిన దివంగత ఎంపీటీసీ పట్టేలా వీరరాఘవయ్య కుమార్తె గాజుల సావిత్రి అల్లుడు గాజుల శివ శంకర్రావు రూ.75 వేల విలువ కలిగిన 11 సీసీ కెమెరాలు మంగళ వారం అందించినట్లు దుగ్గిరాల ఎస్సై ఎస్ వెంకట రవి తెలిపారు. మంగళగిరి డిఎస్పి సిహెచ్ మురళీకష్ణ సమక్షంలో ఆయన కార్యాలయంలో ఈ కెమెరాలను అందించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకు ఇటువంటి వితరణలు అందించాలని ప్రజలను కోరారు.



ఆస్పత్రి, పాఠశాలలో కలెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి - నాదెండ్ల

పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు మండలంలో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. తొలుత నాదెండ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. జెడ్‌పి పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఉప విద్యా శాఖాధికారి వేణుగోపాల్‌తో కలసి పరిశీలించారు. పిల్లలతో మాట్లాడి పలువివరాలు అడిగారు. మండలంలోని తూబాడు, సాతులూరు సచివాలయలను తనిఖీ చేశారు. గ్రీవెన్స్‌కు వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. విధులకు గైరుహాజరు అయ్యేవారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కలెక్టర్ వెంట పలు శాఖల అధికారులు ఉన్నారు.



ఆరోగ్య కేంద్రాల్లో డిఎంహెచ్ఒ పరిశీలన

ప్రజాశక్తి - విజయపురిసౌత్

సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్ఒ డాక్టర్ బి.రవి అన్నారు. మాచర్ల మండలంలోని తాళ్లపల్లి, కొప్పునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన మంగళవారం పరిశీలించారు. వర్షాకాలంలో వచ్చే వ్యాధులను దృష్టిలో పెట్టుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. రోగులతో సిబ్బంది సఖ్యతతో మెలగాలని సూచించారు. మెడికల్ ఆఫీసర్లు వెస్లీ, ప్రవీణ్, సిబ్బందికి పలు సూచనలు చేశారు.

వీరనారి ఐలమ్మకు ఘన నివాళి

ప్రజాశక్తి- మాచర్ల

తెలంగాణ పోరాట యోధురాలు, వీరనారి చిట్యాల చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి మాచర్లలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఐలమ్మ విగ్రహానికి చాకలి ఐలమ్మ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మన్యం పాండురంగారావు పూలమాలవేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ ఆంధ్ర మహాసభలో తన భర్తతో పాటు చాకలి ఐలమ్మ సభ్యులు చేరారన్నారు. భూస్వాములు, పట్వారీలు, దొరలు, పటేలు బలవంతంగా పన్ను వసూలు చేయడాన్ని ఐలమ్మ ప్రతిఘటించారన్నారు. ఐలమ్మ భర్త, కొడుకు, పోలీసు లాంటిదెబ్బలకు చనిపోయారని చెప్పారు. భూ స్వాములకు వ్యతిరేకంగా ఐలమ్మ పోరాటం నేటి తరానికి ప్రేరణని చెప్పారు. కార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసరావు, డిటి శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాది కేలం శ్రీనివాసరావు, వాసవి క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు, డాక్టర్ సైదులు, ఏచూరి సురేష్ పాల్గొన్నారు.



విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆలోచన మానుకోవాలి

- రాష్ట్ర హక్కుల కోసం కేంద్రంపై కూటమి ప్రభుత్వం ఒత్తిడి తేవాలి
- వామపక్షాలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రంలో ఉన్న ఏకైక భారీ ప్రభుత్వ రంగ పరిశ్రమ అయిన విశాఖ ఉక్కును ప్రైవేటీకరించే ఆలోచనను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విరమించుకోవాలని వామపక్షాలు, కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సిఐటియు, ఎఐటియుసి, ప్రజా సంఘాల పిలుపు మేరకు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పట్టణంలోని శివయ్య స్తూపం సెంటర్లో ఎఐటియుసి నాయకులు బూదాల శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం నిరసన తెలిపారు. సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ మాట్లాడుతూ 2014లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక మోదా ఇస్తామని, విభజన హామీలు అమలు చేస్తామని ప్రజలను నమ్మించిన ప్రధాని మోడీ మోసం చేశారని, ప్రత్యేక హోదా ఇవ్వకపోగా పదేళ్లుగా రాష్ట్రానికి చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులనూ ఇవ్వడం లేదని విమర్శించారు. తన సొంత రాష్ట్రమైన గుజరాత్‌కు, బిజెపి పాలిత రాష్ట్రాలకు నిధులను మళ్లించుకుంటున్నారని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఒత్తిడితెచ్చి రాష్ట్రానికి రావాల్సిన నిధులను, ప్రత్యేక హోదాను సాధించాలని, విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేయకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు. నిన్నటి వరకు రాష్ట్రంలో ఉన్న వామపక్ష పార్టీలు, కార్మిక సంఘాలు ప్రజాసంఘాలు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ కాకుండా చేస్తున్న ఉద్యమాలకు మద్దతు తెలియజేస్తున్నాయని చెప్పారు. సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంతరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్లకు కట్టబెట్టడానికి బిజెపి యత్నిస్తోందని, సహజవనరులనూ అదాని, అంబానీ పరం చేయబూనుకుందని విమర్శించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి అక్కడి కార్మికులు ఏళ్ల తరబడి చేస్తున్న పోరాటానికి ప్రజలంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బి.శ్రీనివాసరావు, యు.రాము, పి.వెంకటేశ్వర్లు, బి.వెంకటేశ్వర్లు, మునివెంకటేశ్వర్లు, కోటిరెడ్డి, పి.లాల్‌ఖాన్, ఎ.పవన్‌కుమార్, కిషోర్, షేక్ మస్తాన్, సాంబయ్య, కె.మల్లికార్జునరావు, డి.మార్కు పాల్గొన్నారు.



వినుకొండ, దాచేపల్లిలో నిరసనలు

ప్రజాశక్తి - దాచేపల్లి

సిపిఐ, ఎఐటియుసి ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. నాయకులు కెమెరా, వెంకట్రావు, షేక్ హుస్సేన్, ఎం.రమణారెడ్డి, వి.వెంకట్‌రెడ్డి, టి.సత్యనారాయణ, టి.శ్రీరాములు, భాస్కర్ పాల్గొన్నారు.

విఆర్‌ఎపై దాడి చేసిన వారి అరెస్టు కోసం ఫిర్యాదు



సిఐకు వినతిపత్రం ఇస్తున్న విఆర్‌ఎలు, నాయకులు

ప్రజాశక్తి - అమరావతి

మండలంలోని లేమల్లెకు చెందిన వీఆర్‌ఏ జానుపై దాడి చేసిన ఉడతా గోపిని వెంటనే అరెస్టు చేయాలని విఆర్‌ఎల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ బందగి సాహెబ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సిఐ, తహశీల్దార్‌కు విఆర్‌ఎలు మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బందగిసాహెబ్ మాట్లాడుతూ వీఆర్‌ఏ జాను తన ఇంటి ఆరుబయట నిద్రిస్తున్న సమయంలో రాత్రి 12 గంటలకు గేటు దూకి ఇనుప రాడ్డుతో గోపి దాడి చేశాడని, విఆర్‌ఎ కుటుంబం ఇప్పుడు ప్రాణభయంతో ఉందని, వారికి రక్షణ కల్పించాలని కోరారు. సంఘం సత్తెనపల్లి అధ్యక్షులు సుబ్బారావు మాట్లాడుతూ ప్రజలు, రైతుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసే విఆర్‌ఎలపై దాడులు దారుణమన్నారు. నిందితులను 24 గంటల్లో అరెస్టు చేయాలని కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో రాజు, కోటేశ్వరరావు, సుభాని, సువార్త, కాదంబి, సిఐటియు నాయకులు బి.సూరిబాబు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.



వరి నారుమడిని పరిశీలిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

ముందస్తు జాగ్రత్తలతో తెగుళ్ల నివారణ

ప్రజాశక్తి-ఈపూరు

ముందస్తు జాగ్రత్తలు పాటించడం ద్వారా వరిలో తెగుళ్లను నివారించవచ్చని జిల్లా వనరుల కేంద్రం డిడిఎ శివకుమారి అన్నారు. మండలంలోని కొండాయపాలెంలో వర్షాలతో రంగు మారిన వరి నారుమడులను వ్యవసాయ శాస్త్రవేత్తలు మంగళవారం పరిశీలించారు. వెద పద్ధతిలో సాగుచేసిన వరి పంటను సందర్శించారు. కాండం కుళ్ళు నివారణకు కార్బన్డిజం ఒక గ్రామును ఒక లీటర్ నీటికి, ఎక్సాకనోల్ 2 మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. ఐరన్ ధాతు లోపానికి అన్నభేరి 20 గ్రాములు ఒక లీటర్ నీటికి, నిమ్మ ఉప్పు రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. వరి నారు పసుపు పచ్చ రంగు, ఎదుగుదల కొరకు ఆగ్రోమిన్ మ్యాక్స్ 2.5 గ్రాములు ఒక లీటర్ నీటికి, 19-19-19 లు 5 గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయడం ద్వారా వచ్చే తెగుళ్లను నివారించవచ్చని చెప్పారు. పరిశీలనలో జిల్లా వనరుల కేంద్రం ఏవో పి.ప్రవీణ్, డాట్ సీనియర్ సైంటిస్ట్ ఎం.వెంకటేశ్వర్లు, లాం సీనియర్ సైంటిస్ట్‌లు ఎంటోమాలజిస్ట్ ఎం.సాంబశివరావు, అగ్రోనో మిస్ట్ బి.అమర జ్యోతి, ఏవో ఆర్.రామారావు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాల నివారణకు ఆదేశాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇవ్వడంతోపాటు వివాదాలు రాకుండా, జూదాలు, ఇతర చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆదేశించినట్లు నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు చెప్పారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. చట్ట వ్యతిరేక పనులపై ప్రజలు నేరుగా తనను కలిసి చెప్పొచ్చని, నిత్యం అందుబాటులో ఉంటానని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఇటీవల తనపై చేసిన ఆరోపణలపై స్పందించాల్సిన అవసరం లేదన్నారు. ఎమ్మెల్యే వెంట నాయకులు కె.బ్రహ్మయ్య, కె.కోటి సుబ్బారావు ఉన్నారు.

అప్పుడు మద్దతిచ్చి ఇప్పుడు విస్మరించారు..



పీడీ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

డిమాండ్ల సాధనకు గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరింత మెరుగ్గా ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని, అంగన్వాడీల న్యాయమైన అన్ని సమస్యలను పరిష్కరించాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటూరు మల్లీశ్వరి డిమాండ్ చేశారు. ఈ మేరకు పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పిడి కార్యాలయంలో సూపర్నెంట్ బాబురావుకు వినతి పత్రం అందజేశారు. మల్లీశ్వరి మాట్లాడుతూ సమ్మె సందర్భంగా టిఎలు, డిఏలు ఇస్తామని ప్రకటించినా ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. నెలకు ఒక్కసారి అయినా టిఎ, డిఎ ఇవ్వాలని, అంగన్వాడి సెంటర్ల పరిధిలో ఉన్న లబ్ధిదారులకు సరిపడా నాణ్యమైన సరుకులు అందజేయాలని కోరారు. లబ్ధిదారులకు సరిపడా నిత్యావసర సరుకులు ఇవ్వకపోవడంతో అంగన్వాడీలపై లబ్ధిదారులు మండిపడుతున్నారన్నారు. అంగన్వాడీ సెంటర్లలో నిర్వహించే ఆయా కార్యక్రమాలకు సంబంధించి అంగన్వాడీలు తమ చేతి డబ్బులు ఖర్చు చేయాల్సి వస్తోందని, అంగన్వాడీ సెంటర్లో చీపురులకు, ఫెనాయిలకు ఇతర పరిసరాల శుభ్రతకు అన్ని ఖర్చులు అంగన్వాడీలే భరిస్తున్నారని తెలిపారు. అంగన్వాడీలకు ఇస్తున్న సెలవులు కూడా సక్రమంగా పూర్తిస్థాయిలో అమలు కావటం లేదని, సెంటర్ల అద్దెలు, విద్యుత్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, ఈ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. పీడీ, సీడీపీవో, సూపర్వైజర్లతో అంగన్వాడీ యూనియన్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు నిర్మల, సాయికుమారి పాల్గొన్నారు.

వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు



మాట్లాడుతున్న పాశం రామారావు

ప్రజాశక్తి-తాడేపల్లి

గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో కృష్ణానది వరదలకు ప్రభావితమై ఇబ్బందులు పడుతున్న బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు కోరారు. మంగళవారం సిపిఎం పట్టణ కమిటీ సమావేశం గాదె సుబ్బారెడ్డి అధ్యక్షతన తాడేపల్లి అమరారెడ్డి భవన్‌లో జరిగింది. ఈ సదర్భంగా రామారావు మాట్లాడుతూ వరదల వల్ల తాడేపల్లిలోని సుందరయ్యనగర్, మహానాడు ప్రాంతాల్లో మూడు వేల ఇళ్లు నీటమునిగాయని చెప్పారు. అర్ధరాత్రి వచ్చిన వరదల వల్ల కట్టుబట్టలతో నిరాశ్రయులయ్యారని చెప్పారు. నులకపేటలోని రామయ్యకాలనీ, బోటుయార్డు వద్ద పుష్కర కాలనీ, ఇస్లాంపేట, పోతురాజుస్వామి గుడి తదితర లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే పేదల ఇళ్లల్లోకి కూడా డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక వర్షం నీటితో కలిసి మురుగు నీరు వచ్చి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణానది వరదల్లో విలువైన సామాన్లు పోగొట్టుకున్నారని చెప్పారు. వర్షాలు, వరదల వల్ల విజయవాడ నగరం మీద ఆధారపడిన మహానాడు, సుందరయ్యనగర్, తాడేపల్లి పట్టణ ప్రజలు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సిపిఎం, మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం, అనేక స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం సాయం చేసినా అందరికీ ఆహారం అందని దయనీయ పరిస్థితి నెలకొందని చెప్పారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి కుటుంబానికి కనీసం రూ.10 వేలతో పాటు 50 కిలోల బియ్యం, నిత్యావసరాలు అందజేయాలని కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఇప్పటికీ నీరు నిలిచి ఉందని చెప్పారు. దీని వల్ల దోమలు పెరిగి అంటురోగాలు ప్రబలే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికంగా నీరు నిల్వ ఉన్న చోట ఎంటిఎంసి అధికారులు మోటారు ఇంజన్ల ద్వారా నీటిని తోడించి బ్లీచింగ్ చల్లాలని కోరారు. మంచినీటిని క్లోరినేషన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధిక వర్షాలు, వరదల వల్ల నష్టపోయిన పేదలను దాతలు ఉదారంగా ఆదుకోవాలని కోరారు. అధికార, ప్రతిపక్షాలు ఒకరినొకరు విమర్శించుకోకుండా సహాయ కార్యక్రమాల్లో నిమగ్నం కావాలన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యల్లో అధికారులు విఫలమయ్యారని చెప్పారు. సమావేశంలో దొంతిరెడ్డి శ్రీనివాస కుమారి, డివి భాస్కరరెడ్డి, వేముల దుర్గారావు, ఎం.శ్రీనివాసరెడ్డి, వై.బర్నబస్ పాల్గొన్నారు.

స్మార్ట్‌మీటర్ల జీవోను రద్దు చేయాలి




మాట్లాడుతున్న జొన్నా శివశంకరరావు

ప్రజాశక్తి-తాడేపల్లి

విద్యుత్ మోటార్లకు స్మార్ట్‌మీటర్లు పెట్టేందుకు తెచ్చిన జీవో 22ను రద్దు చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు డిమాండ్ చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్‌మీటర్లను వ్యతిరేకించిన చంద్రబాబు అధికారంలోకి రాగానే వాటిని కొనసాగించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. స్మార్ట్‌మీటర్లు బిగిస్తే పగలగొట్టాలని పిలుపునిచ్చిన మంత్రి లోకేష్ దీనికి సమాధానం చెప్పాలన్నారు. మంగళవారం రాజధాని రైతు సంఘం సమావేశం ఉండవల్లి సెంటర్‌లో దండమూడి సాంబశివరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా శివశంకరరావు మాట్లాడుతూ పెదవడ్లపూడి హైలెవల్ ఛానల్‌కు తక్షణమే నిధులు ఇచ్చి 20 వేల ఎకరాలకు సాగునీరు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కొండవీటి వాగులో మేటలను తొలగించడంతో పాటు గుంటూరు ఛానల్ పొడిగింపునకు నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్ర రత్న పంపింగ్ స్కీమ్ పంట కాలువల్లోకి వచ్చిన మురుగు నీటిని అరికట్టడంతో పాటు ఉండవల్లి లిఫ్ట్ ఇరిగేషన్‌కు పెండింగ్‌లో ఉన్న విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇరిగేషన్ పంట కాలువలపై ఉన్న షట్టర్లు, లాకులను రిపేర్లు చేయాలన్నారు. పశువులకు ఉచితంగా దాణా ఇవ్వాలని కోరారు. ఇటీవల కృష్ణానది వరదల వల్ల వాగులు, వంకలు పొంగి కృష్ణానది పరివాహక ప్రాంతంలో వాణిజ్య, ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. మాగాణి, వరి పంటలకు రూ.30 వేలు, ఉద్యాన పంటలకు ఎకరానికి రూ.లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.20 వేలు అందించాలని కోరారు. సమావేశంలో కె.జగదీశ్వరరెడ్డి, బక్కిరెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, ఎస్‌కె పీరూసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

వీరనారి ఐలమ్మకు ఘన నివాళి



ఇప్పటంలో వీరనారి ఐలమ్మకు నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

రజకులు ఎదుర్కొంటున్న సమస్యల పైన, అభివృద్ధి, సంక్షేమం పైన పనిచేయడమే వీరనారి ఐలమ్మకు మనమిచ్చే ఘనమైన నివాళి అని ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య అన్నారు. మంగళవారం ఎంటిఎంసి పరిధిలోని ఇప్పటం గ్రామంలోనీ సర్దార్ గౌతు లచ్చన్న, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కమ్యూనిటీ హాలు వద్ద ఉన్న వీరనారి ఐలమ్మ విగ్రహం వద్ద ఐలమ్మ 39వ వర్ధంతి కార్య క్రమం ఘనంగా జరిగింది. ముందుగా ఐలమ్మ విగ్రహానికి రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లభాపురం వెంకటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కమ్యూనిటీ హాలు వద్ద ఉన్న, సర్దార్ గౌతు లచ్చన్న, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి, వంగవీటి మోహనరంగా విగ్రహాలకు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య మాట్లాడుతూ వెట్టి చాకిరి విముక్తి కోసం, భుక్తి కొరకు జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పీడిత ప్రజలకు భూమి పంచే విధంగా పోరాటం చేసిన వీర నారి చిట్యాల ఐలమ్మ అని ఆయన అన్నారు. ఇప్పటం గ్రామములోని కమ్యూనిటీ హాలులోని వంటశాలకు వీరనారి చిట్యాల ఐలమ్మ పేరు పెట్టడం అభినందించదగ్గ విషయమని ఆయన అన్నారు. అదే విధంగా సామాజికంగా రాజకీయంగా అణిచివేతకు గురి అవుతున్న రజకుల సమస్యల పైన నిరంతరం పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం గుంటూరు జిల్లా సహాయ కార్యదర్శి బొజ్జ సుబ్బారావు, అపార్ట్మెంట్ వాచ్మెన్ కం ఇస్త్రీదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాగోలు శ్రీనివాసరావు, పిన్నెల్లి పద్మావతి, పిన్నెల్లి పద్మసుధ, కాశి, నాగవేణి, భూలక్ష్మి, బాజీ పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి : భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, సమ సమాజ స్థాపన కోసం జీవితాంతం పోరాడిన వీర వనిత చిట్యాల ఐలమ్మ అని ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం మంగళగిరిలో ని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్య క్షులు పారేపల్లి మహేష్, రాష్ట్ర యువజన కార్య నిర్వాహక అధ్యక్షులు ఉప్పాల రాజ్ కిరణ్, జిల్లా మహిళా కన్వీనర్ కాగి తాల స్వాతి గౌడ్, నాయకులు కొమ్మాకుల విజయభాస్కర్, తదితరులు ఘన నివాళులర్పించారు.



మంగళగిరిలో నివాళి

వర్సిటీలో రీసెర్చ్ సెల్ ఆధ్వర్యంలో సెమినార్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

నాగార్జున విశ్వవిద్యాలయంలోని రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సెల్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం బయో ఈ -3 అంశంపై సెమినార్ నిర్వహించారు. ప్రధానమంత్రి ఆరంభించిన వికసిత్ భారత్ 2047లో భాగంగా బయో ఈ -3 (బయోటెక్నాలజీ ఫర్ ఎకానమీ, ఎన్విరాన్మెంట్, ఎంప్లాయిమెంట్) పాలసీలు, జీవ ఉత్పత్తి పెంపొందించుట ఉద్దేశంతో ఈ సదస్సు నిర్వహించినట్లు కోఆర్డినేటర్ డాక్టర్ పి. సుధాకర్ తెలిపారు. సెమినార్ కు ముఖ్య అతిథులుగా హాజరైన సిడిఎఫ్‌డి శాస్త్రవేత్తలు మద్దిక సుబ్బారెడ్డి, డాక్టర్ యతీస్ ఆచార్, డాక్టర్ మధుసూదన్ రెడ్డి బయోఈ-3 పాలసీలను వివరించారు. భవిష్యత్తులో బయో ఈ 3 ద్వారా ముఖ్యంగా ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని వాటి ద్వారా ఆర్థిక అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ చేసేందుకు యువత భాగస్వాములుగా నిలవాలని సూచించారు. సెమినార్‌లో విశ్వ విద్యాలయ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. గంగాధరరావు, ఇన్చార్జి రెక్టర్ ఆచార్య కె. రత్న షీలా మణి, ఇన్చార్జి రిజిస్ట్రార్ జి .సింహాచలం, డాక్టర్ డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టిజెపిఎస్‌లో డిగ్రీ విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న కళాశాల సెక్రెటరీ కెవి బ్రహ్మం

స్థానిక టిజెపియస్ కళాశాలలో మంగళవారం మొదటి సంవత్సరం డిగ్రీ విద్యార్థులకు ఒరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల సెక్రటరీ, కరెస్పాండంట్ కె.వి.బ్రహ్మం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. డిగ్రీ అనేది ప్రతి ఒక్క విద్యార్థి జీవితంలో చాలా ముఖ్యమైన దశ అని, ఈడిగ్రీని అంకిత భావంతో చదువుకుంటే త్వరగా జీవితంలో స్థిరపడే అవకాశాలు ఉంటాయన్నారు. అంతే కాకుండా ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, స్పోర్ట్స్ వంటి వాటిలో పాల్గొనటం ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. విద్యార్థులు ఎల్లప్పుడూ నూతన విషయాలు తెలుసుకుంటూ సరికొత్త మార్గాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ మేజర్ ఎబిపి మనోహర్ మాట్లాడుతూ కళాశాలలో ఉన్నటువంటి వనరులను విద్యార్థులు తమ లక్ష్య సాధన కోసం ఉపయోగించుకుని ముందుకు వెళ్లాలని చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ భానుమురళి, తెలుగు అధ్యాపకులు డాక్టర్ జె.వి.సుధీర్‌కుమార్, డాక్టర్. పి.దేవేంద్రగుప్త, బి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



దుస్తులను అందజేస్తున్న ఐద్వా నాయకులు డి శ్రీనివాసకుమారి, గద్దె ఉమశ్రీ, ఎస్ గిరిజ తదితరులు

ఐద్వా ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి పట్టణంలోని సుందరయ్యనగర్, మహానాడు ప్రాంతాల్లో వరద బాధితులకు ఐద్వా ఆధ్వర్యంలో మంగళవారం దుస్తులు పంపిణీ చేశారు. కుటుంబంలోని మహిళలు, పిల్లలకు సంబంధించిన దుస్తులతో పాటు దుప్పట్లు, స్వెట్టర్లు, కర్టెన్లు, డ్రస్సులు అందజేసినట్లు పల్నాడు జిల్లా ఐద్వా నాయకురాలు గద్దె ఉమశ్రీ చెప్పారు. ఆపదలో ఉన్న వారికి తమ వంతు సాయంగా ఐద్వా సాయం అందజేసినట్లు తెలిపారు. సత్తెనపల్లి నుంచి వచ్చి ఇక్కడ బాధితులకు సాయం అందజేసినందుకు ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డి.శ్రీనివాస కుమారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐద్వా తాడేపల్లి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు దొంతిరెడ్డి విజయ, ఎస్.గిరిజ, సుధ, విజయ, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.



సుందరయ్య నగర్ అభివృద్ధి కమిటీకి విరాళం అందచేస్తున్న స్కూల్ వైస్ ప్రిన్సిపాల్

వరద బాధితులకు ఎంవిఎస్ స్కూల్ విరాళం

ప్రజాశక్తి-గుంటూరు

విజయవాడ వరద బాధితుల సహాయార్థం ప్రొఫెసర్ ఎంవిఎస్ కోటేశ్వరరావు మెమోరియల్ యుపి స్కూల్ విద్యార్థులు, సిబ్బంది రూ.14 వేలు విరాళం అందజేశారు. విరాళాన్ని బాధితులకు అందచేయాలని కోరుతూ పుచ్చలపల్లి సుందరయ్య నగర్ అభివృద్ధి కమిటీకి అందించారు. ఈ సందర్భంగా స్కూల్ వైస్‌ప్రిన్సిపాల్ కె.దుర్గా నాగదివ్య, లైఫ్ స్కిల్స్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ శంకర్ పిచ్చయ్య మాట్లాడుతూ వరద బాధితులను ఆదుకోవటానికి ప్రతి ఒక్కరూ మానవతా దృక్పదంతో ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో స్కూల్ సిబ్బంది, విద్యార్థులు సుందరయ్య నగర్ అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్.ఖాశింషహీద్, ఆది నికల్సన్, షేక్ మస్తాన్‌వలి, కె.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



డిఇఒకు చెక్కు అందచేస్తున్న అసోసియేషన్ ప్రతినిధులు

ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ రూ.2.5 లక్షల విరాళం

ప్రజాశక్తి-గుంటూరు

వరద బాధితుల సహాయార్థం గుంటూరు జిల్లా ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రూ.2.5 లక్షలు విరాళం అందజేసింది అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం విరాళం చెక్కును జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజకు అందజేశారు. ఈ సందర్భంగా డిఇఒ అసోసియేషన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సాదినేని మురళీ మోహన్‌రావు, నర్రా రాజేష్ చింతల భానుప్రసాద్, అహ్మద్, కోశాధికారి చేబ్రోలు ఆదిత్య, వెల్లిశెట్టి వెంకటేశ్వరరావు, వంగా శ్రీనివాసరావు, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న గోనుగుంట్ల లీలావతి

విద్యార్థుల మధ్య లీలావతి పుట్టినరోజు

ప్రజాశక్తి-ఈపూరు

విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని చదివితే మంచి ఫలితాలు సాధిస్తారని శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి అన్నారు. మండల కేంద్రమైన ఈపూరు బీసీ, ఎస్సీ,ఎస్టీ వసతి గహాల విద్యార్థులకు లీలావతి పుట్టినరోజు సందర్భంగా నోట్ పుస్తకాలు, పెన్నులను టిడిపి నాయకుల ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. లీలావతి మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకలు విద్యార్థుల సమక్షంలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆర్.జగ్గారావు, బి.వెంకటకోటయ్య, టి.బాలయ్య, ఎ.కోటేశ్వరరావు, జి.శ్రీనివాసరావు, జి.వీరాంజనేయులు, ఆర్.మురళి, బి.సైదులు పాల్గొన్నారు.



ఎస్ఐ మహమ్మద్ షఫీకి సన్మానం

ప్రజాశక్తి - విజయపురిసౌత్

విజయపురిసౌత్ నూనత ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన షేక్ మహమ్మద్ షఫీని టిడిపి మాచర్ల మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ సత్కరించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన అరాచక శక్తులను అణచివేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సిహెచ్.మల్లయ్య, జి.ధనుంజయరావు, జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మూడు పంచాయతీలకు విరాళాలు

ప్రజాశక్తి - రెంటచింతల

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి కె.పవన్ కళ్యాణ్ పలు పంచాయతీలకు రూ.లక్ష చొప్పున అందించిన సాయం మండలంలోని 3 పంచాయతీలకు అందింది. గోలి, మల్లవరం, తుమ్మకోట, గ్రామాలకు రూ.లక్ష చొప్పున రూ.3 లక్షలు విడుదలైనట్లు ఎంపిడిఒ మహాలక్ష్మి తెలిపారు.

ఓపెన్ స్కూల్ ద్వారా ప్రవేశాలు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలో ఓపెన్ స్కూల్ ద్వారా పదవ తరగతి, ఇంటర్ విద్యను ప్రారంభిస్తున్నట్లు ఎంఇఒ ఎమ్.సీతారామిరెడ్డి మంగళవారం తెలిపారు. మండల కేంద్రమైన ముప్పాళ్ల జెడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎమ్ కె.నాగేంద్రమ్మ ఆధ్వర్యంలో విద్యాశాఖ అనుబంధ శాఖల సిబ్బందితో మంగళవారం ఒకరోజు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఎంఇఒ మాట్లాడుతూ విద్య ప్రమాణాలు, పెంపుదల కొరకు ప్రజల యొక్క ఆర్థిక స్థితి గతులను దృష్టిలో పెట్టుకుని ఓపెన్ స్కూల్‌ను ప్రారంభించి విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. చదువుపై ఆసక్తి ఉండి మధ్యలో బడి మానివేసి చదువు కొనసాగించలేక పోయిన వారంతా వయో పరిమితి లేకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చున చెప్పారు. ఆడ్మిషన్ కొరకు ఆన్ లైన్‌లో అపరాధ రుసుమేమీ లేకుండా ఈ నెల 15 వతేది లోగా దరఖాస్తు చేసుకొవాలని, రూ.500 అపరాధ రుసుంతో ఈ నెల 30 వతేది వరకు దరఖాస్తు చేసుకోచ్చని వివరించారు. వివరాలకు ముప్పాళ్ల జెడ్పీ హైస్కూల్‌లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో అన్ని పాఠశాలల హెచ్ఎంలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వరద బాధితులకు తరలిన వితరణలు

తన సంస్థల తరుపున రూ.25 లక్షల విరాళం ప్రకటించిన ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు



ప్రజాశక్తి - వినుకొండ

విజయవాడ వరదబాధితుల సహాయార్థం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు భారీ విరాళం ప్రకటించారు. సర్వం కోల్పోయి ఆపన్నహస్తం కోసం ఎదురు చూస్తున్న వరబాధితులను ఆదుకోవడానికి తన శివశక్తి బయో టెక్నాలజీస్ లిమిటెడ్ కంపెనీ, శివశక్తి ఫౌండేషన్ ద్వారా రూ.25 లక్షలను త్వరలోనే సీఎం చంద్రబాబును కలిసి అందిస్తామని చెప్పారు. మంగళవారం బొల్లాపల్లి మండలంలో టిడిపి నాయకులు విరాళాలు, నిత్యావసర సరుకులు సేకరించారు. వీటిని విజయవాడకు వాహనంలో తరలిస్తుండగా ఆ వాహనాన్ని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బొల్లాపల్లి, మూగచింతలపాలెం, మాలపాడు, గంగులపాలెం గ్రామాల నుంచి విరాళాలు సేకరించి విజయవాడ వరద ముంపునకు గురై నష్టపోయిన బాధితులను ఆదుకోవడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. 40 క్వింటాళ్ల బియ్యం, కందిపప్పు, పామాయిల్‌ను బాధితుల కోసం పంపారన్నారు. విరాళాలు సేకరించిన బొల్లాపల్లి కోటేశ్వరరావు, సుభాని, జానీబాషా, మన్నెయ్య, వెంకటేశ్వర్లు, బాలాజీ నాయక్, షేక్ మౌలాలి, రంగయ్య అభినందించారు. వరద బాధితులను ఆదుకోవడానికి అందరూ సహాయం చేయాలని కోరారు. కార్యక్రమములో టిడిపి మండల అధ్యక్షుడు జె.గోవింద నాయక్, పి.నాగేశ్వరరావు, ఎ.వాసుదేవరెడ్డి, టి.వెంకటేశ్వర్లు, హనుమా నాయక్, బారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కోటేశ్వరరావు, ఏడుకొండలు, రామచంద్రయ్య, పాల్గొన్నారు.

ఇదిలా ఉండగా వరద బాధితుల సహాయార్థం మండలంలోని బొల్లాపల్లి గ్రామ ప్రజలు కమిటిగా ఏర్పడి బొల్లాపల్లి, మాలపాడు, గంగులపాలె గ్రామాల్లో 45 క్వింటాళ్ల బియ్యం, 50 కిలోల కందిపప్పు, 50 కిలోల నూనెతో రూ.40 వేల నగదును విరాళంగా సేకరించారు. వీటన్నిటిని వాహనంలో విజయవాడకు మంగళవారం తరలించగా వాహనాన్ని తహశీల్దార్ ఎవి సుధాకర్ ప్రారంభించారు. సాయం చేసిన ప్రజలు, వివిధ శాఖల ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.



ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఆర్యవైశ్య సంఘాల ఐక్య వేదిక, ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.50 వేల విరాళాన్ని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు మంగళవారం అందచేశారు. వరద బాధితుల సహాయార్థం ఇటీవల సత్తెనపల్లి పట్టణంలో వ్యాపార వర్గాల కూడళ్లలో తిరిగి వసూలు చేసిన రు.50 వేలను చెక్కు రూపంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి చౌట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణకు అందచేశారు. కార్యక్రమంలో నాయకులు డి.శ్రీనివాసరావు, ఎం.వెంకటేశ్వరరావు, డి.కాశీ, బి.శివకోటేశ్వరరావు, కె.సుబ్రమణ్యం, ఎ.బాల సుబ్రమణ్యం, పి.కాశీ మల్లేశ్వరరావు పాల్గొన్నారు.



ప్రజాశక్తి కారంపూడి

మండల కేంద్రమైన కారంపూడిలో సిపిఐ నాయకులు సేకరించిన విరాళాలను మంగళవారం ఆ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్‌కు అందించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి షేక్ సైదా, పట్టణ కార్యదర్శి సూర్య హనుమంతరావు, నాయకులు కె.వెంకట శివయ్య, ఎకె నాగమణి, శశిదేవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దాచేపల్లి

విజయవాడ వరద బాధితుల కోసం సిపిఐ ఆధ్వర్యంలో మంగళవారం విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో కెమెరా వెంకట్రావ్, హుస్సేన్, ఎం.రమణారెడ్డి, వి.వెంకటరెడ్డి, కె.సత్యనారాయణ, టి.శ్రీరాములు, ఎడ్ల భాస్కర్ పాల్గొన్నారు.

ఎయిమ్స్‌లో మెడికల్ సీటు సాధించిన జాషువాకు సత్కారం



ప్రజాశక్తి- మాచర్ల రూరల్

మాచర్ల పట్టణంలోని పీడబ్ల్యూడి కాలనీకి చెందిన ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థల మాజీ ప్రిన్సిపల్ ఏంబీయస్ కోటేశ్వరరావు కుమారుడు మిరియాల జాషువా మంగళగిరి ఎయిమ్స్ ఎంబీబీఎస్ ప్రోగ్రామ్‌లో సీటు పొందారు. జాషువా ఆశయం డాక్టర్ కావాలని.. అదీ ఆలిండియా మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) కాలేజీలో డాక్టర్ చదవాలనే కోరిక నెరవేరింది. తండ్రి శిక్షణ, తల్లి దీవెన, అన్న సహకారం వెరసి తాను కోరుకున్న మంగళగిరి ఎయిమ్స్ మెడికల్ కాలేజీలో డాక్టర్ చదివేందుకు దోహదం చేశాయి. 21,769 ఆల్ ఇండియా ర్యాంక్ సాధించి, నీట్‌లో 720 మార్కులకు 656 మార్కులు సాధించడం ద్వారా జాషువా యొక్క కృషి ఫలించింది.

పాఠశాల విద్య నుండే ప్రతిభ

జాషువా మాచర్ల పట్టణంలోని జెడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో చదివి, పదో తరగతిలో 600 మార్కులకు 599 మార్కులు సాధించారు. శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలలో 1000 మార్కులకు 975 మార్కులు సాధించారు. పదిరోజుల కిందట కాలేజీలో జాయిన్ అయిన జాషువా మంగళవారం మాచర్లకు వచ్చిన సందర్భంగా మాట్లాడుతూ తాను డాక్టర్‌గా సమాజానికి దోహదపడాలని ఎప్పటినుంచో కోరుకుంటున్నానని చెప్పారు. మంగళగిరి ఎయిమ్స్‌లో ప్రవేశం పొందడం ఒక కల అని, అది నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. జాషువాను, తండ్రి కోటేశ్వరరావును ఎంఆర్పీఎస్ నాయకులు దానియేలు, రూబెన్‌లు సత్కరించారు.



సమయపాలన పాటించాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు

సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని తహశీల్దార్ దానీయేలు అన్నారు. స్థానిక ఒకటో సచివాలయాన్ని ఆయన మంగళవారం తనిఖీ చేశారు. లావాదేవీలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకోవడానికి ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని చెప్పారు.

అంతర పంటల సాగుతో అదనపు ఆదాయం



దోసకాయల నాణ్యత పరిశీలిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

ప్రజాశక్తి-బెల్లంకొండ

ప్రధాన పంట కందితో పాటు పలు రకాల పంటలైన 5 అడుగుల మధ్య భాగంలో అంతర్ పంటగా దోస పంట వేయడం వల్ల అదనపు ఆదాయం పొందవచ్చని ప్రకృతి వ్యవసాయం పల్నాడు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కె.అమల కుమారి అన్నారు. మండల కేంద్రమైన బెల్లంకొండలో ప్రకృతి వ్యవసాయ విధానంలో కందితో పాటు పలు రకాల పంటలైన బెండ, దోస, జొన్న, మొక్కజొన్న సాగు చేస్తున్న సత్తనపల్లి రమణ మహిళా రైతు పొలాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అమలకుమారి మాట్లాడుతూ ప్రతి రైతూ సాగుకు ముందు 30 రకాల విత్తనాలను బీజామృతంతో విత్తన శుద్ధి చేసి భూమిలో చల్లాలని, 45 రోజుల తర్వాత భూమికి సూక్ష్మ పోషకాల అభివృద్ధి చెంది ప్రధాన పంటకు కావలసిన పోషకాలు వృద్ధి చెంది నేల, పంట ఆరోగ్యంగా ఉంటుందని వివరించారు. వరి రైతులందరూ బీజామృతంతో నారు శుద్ధి చేయటం వల్ల వేరు అభివృద్ధి చెంది అధిక శాతం పిలకలు రావడానికి అవకాశం ఉందని చెప్పారు. వరిగట్లను పెద్దవిగా చేసి గట్లపై కూరగాయలు పండ్ల మొక్కలు వేస్తే అదనపు ఆదాయం వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంటిఎల్ పవన్ కుమార్, ఎంప్టీ అనంతలక్ష్మి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.



దోమల నివారణకు ఫాగింగ్

ప్రజాశక్తి - పెదకూరపాడు

దోమల నివారణకు ఫాగింగ్ చేయనున్నట్లు ఎంపిడిఒ కొత్తపల్లి నరసింహారావు అన్నారు. మంగళవారం పెదకూరపాడు సర్పంచి గుడిపూడి రాజు ఆధ్వర్యంలో ఫాగింగ్ చేపట్టారు. గ్రామంలోని ప్రతి వీధిలో ఫాగింగ్ చేస్తామని ఎంపిడిఒ చెప్పారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ఎ.శ్రీనివాసరావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉత్తమ కవిగా దర్శి శేషారావు ఎంపిక



ప్రజాశక్తి - పెదకూరపాడు

అంతర్జాతీయ స్థాయిలో సాహిత్య కృషి చేస్తున్న శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌పై నిర్వహించిన కవితా పోటీల్లో పెదకూరపాడుకు చెందిన ప్రజాకవి, ప్రజాశక్తి విలేకరి దర్శి శేషారావు ఉత్తమ కవిగా నిలిచారు. ఈ మేరకు సంస్థ నుండి ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఇప్పటికే పలు సత్కారాలు, అవార్డులు పొందిన శేషారావుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
బుధవారం 11 సెప్టెంబర్ 2024

మెడికల్ షాపులపై నిద్రావస్థలో నిఘా



మంగళగిరిలో హాస్పిటల్ రోడ్డులో ఉన్న మెడికల్ షాప్‌లు

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలకు నీళ్లు వదిలి మందులను క్రయ, విక్రయాలు చేస్తున్న వారిపై నిఘా లేక నిర్వాహకులు యధేచ్ఛగా రోగులను దోచుకుంటున్నారు. మంగళ గిరి- తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో సుమారుగా 50 నుండి 100 మందులు షాపులు ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఉన్న ఈ కెమిస్ట్, డ్రగ్గిస్ట్ షాపుల నిర్వహణ ఫార్మసీ, డి ఫార్మసీ, ఫార్మా డీ ఇతర కెమిస్ట్ డ్రగ్గిస్ సంబంధించిన కోర్సులు చేసిన వారు మాత్రమే మందులు షాపులు నిర్వహించాల్సి ఉంది. మంగళగిరి పట్టణంలోని హాస్పటల్ రోడ్డులో ఫార్మసీ కోర్సులు, మెడిసిన్ కోర్సులతో, సంబంధం లేకుండా వేరే డిగ్రీలు చదువుకున్న వారు కూడా మెడికల్ షాపులు నిర్వహిస్తూ, రోగులను దోచుకుంటున్నారు. ముఖ్యంగా యాంటీబయోటిక్, స్టెరాయిడ్ మందులు ఇవ్వడం. వలన కిడ్నీ సంబంధిత వ్యాధులు, ఇంకా అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. మెడికల్ షాపుల వారు క్లినిక్‌లు కూడా పెడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కానీ అధికారులు మాత్రం అటువైపుతుంది చూడని పరిస్థితి. కానీ ఎన్ని మెడికల్ షాపుల వారికి ఇలాంటి అర్హతలు ఉన్నాయి? డాక్టర్ల ప్రెస్కిప్షన్ లేకుండా నేరుగా మందుల షాపులు నిర్వాహకులు క్రయవిక్రయాలు చేయకూడదు అనే నిబంధన ఉన్నది. వాస్తవానికి ఈ నిబంధనకు నీళ్ల వదిలి అమ్మ కాలు చేస్తూ ఉంటారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు,

అనుమతి లేని మందుల విక్రయాలు

సొంత వైద్యం చేస్తున్న మెడికల్‌షాప్‌ల నిర్వాహకులు

సిబ్బంది కనీస తనిఖీలు కూడా చేపట్టడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ పర్యవేక్షణ నిఘా లోపం కారణంగా అధిక ధరలకు మందులను విక్రయిస్తూ మందుల వినియోగదారులను దోచుకు తింటున్నారని నగర ప్రజలు తీవ్రంగా విమర్శలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మందులు విక్రయాలు చేస్తూ మరోవైపు ఈ మందులు షాపుల నిర్వాహకులు సొంతంగా వైద్యం చేస్తూ రోగులను దోచుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా ఆర్‌ఎంపీలు, పీఎంలు ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా మందుల షాపుల నిర్వాహకులతో కుమ్మక్కై వైద్యం చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. మరికొందరూ మందుల షాపుల నిర్వాహకులు డేట్ అయిపోయిన మందులు టానిక్కులు ఇతర మందులను కూడా అమ్ముతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వైద్య ఆరోగ్యశాఖ కెమిస్ట్ శాఖల అధికారులు సిబ్బంది ఎప్పటికప్పుడు మందుల షాపులపై తనిఖీలు పర్యవేక్షణ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



మోటార్లు, ట్రాక్టర్ల సహాయంతో వర్షపు నీటిని కాల్వలోకి తరలిస్తున్న పంచాయతీ సిబ్బంది

మంత్రి ఆదేశాలతో సహాయక చర్యలు

ప్రజాశక్తి-తెనాలి రూరల్ : ఇటీవల కురిసిన అకాల వర్షాలకు మండల పరిధిలోని కఠెవరం గ్రామం అయ్యప్ప స్వామి గుడి, శాంతినగర్ మధ్యన గల ప్రాంతం వర్షపు నీటితో నిండిపోయింది. ఈ నేపథ్యంలో ఆ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన మనోహర్ నీటి తొలగింపు చర్యలకు ఆదేశించారు. గ్రామ సర్పంచ్ బండికళ్ళ ప్రసాద్, పంచాయతీ అధికారులు మంగళ వారం మోటార్ ఇంజన్లను ఏర్పాటు చేసి వర్షపు నీటిని బయ టకు తరలించారు.



ఆహార పొట్లాల పంపిణీ వాహనాలను ప్రారంభిస్తున్న వీసీ మనోజ్ అరోరా

వరద బాధితులకు ఎపి ఎస్ఆర్‌ఎం సాయం

మూడ్రోజులు ఫుడ్ ప్యాకెట్స్, పండ్లు, బ్రెడ్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్



విజయవాడ వరద బాధితులకు ఎపి ఎస్ఆర్ఎం యూ నివర్సిటీ బాసటగా నిలిచింది. వరదల వల్ల తీవ్ర ఇక్కట్లకు గురవుతున్న విజయవాడలోని పలు ప్రాంతాల బాధితులకు గత మూడు రోజుల పాటు ఆహార పొట్లాలు, పండ్లు, బ్రెడ్లు, పాలు పంపిణీ చేశారు. వరద బాధితులను అన్ని రకాలుగా ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపు మేరకు యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ పి సత్యనారాయణన్ ఏర్పాట్లు చేశారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య మనోజ్ కుమార్ అరోరా పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించగా, యూనివర్సిటీ సీఎల్‌ఎం డైరెక్టర్ అనూప్ సింగ్, మేనేజర్లు చంద్రప్రభు, వేణుగోపాల్, శివకుమార్లు పంపిణీ బాధ్యతలను నిర్వర్తించారు. విజయవాడ పరిధిలోని గొల్లపూడి, సింగ్ నగర్, వాంబేకాలనీ ప్రాంతాల్లో రూ. 9లక్షల విలువ గల ఫుడ్ ప్యాకెట్లు, యాపిల్స్, బత్తాయిలు, అరటిపండ్లు, బ్రెడ్లు, బిస్కెట్లు, వాటర్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.

వరద సహాయక చర్యల్లో వైసిపి ఎక్కడ

మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి



బుడమేరు వరద బాధితుల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం మొత్తం, స్వచ్ఛంద సంస్థలు, తోటి ప్రజలు సహాయక చర్యలు విస్తతంగా చేస్తుంటే మాజీ ముఖ్యమంత్రి జగన్, వైసిపి ఎక్కడ కనిపించ లేదని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ విమర్శించారు. మంగళవారం అరండల్ పేట లోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుడమేరు వరద బాధితులకు సహాయం చేయకపోగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సహాయక చర్యలను విమర్శించేందుకు మాజీ ముఖ్యమంత్రి జగన్ వచ్చి వెళ్ళాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ధ్వంసం కేసులో విచారణ ఖైదీగా జైలులో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్ నుపరామర్శించేందుకు బుధవారం మాజీ ముఖ్యమంత్రి జగన్ వస్తున్నట్లు తెలిసిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసి, వైసిపి అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న జగన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ధ్వంసం చేయడాన్ని ఇంతవరకు ఖండించ లేదని ఆయన గుర్తు చేశాడు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది ఎంతవరకు సబబని ప్రశ్నించారు. దళితుడికి శిరోమండనం చేయించిన తోట త్రిమూర్తులకు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చాడని గుర్తు చేశాడు. అదేవిధంగా దళిత డాక్టర్ సుధాకర్ ను నడి రోడ్డుపై ఘోరంగా అవమానించి అతని మరణానికి కారణమయ్యాడని తెలిపారు. వైసీపీ ఎమ్మెల్సీ అనంత బాబు దళితుడైన తన కార్ డ్రైవర్ చంపే డోర్ డెలివరీ చేస్తే అతనిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా అతనిని ప్రోత్సహించాడని వివరించాడు. దళితులను ఇన్ని రకాలుగా అవమానించిన జగన్ మరో దళితుడైన మాజీ ఎంపీ నందిగం సురేష్ ను ఏ విధంగా పరామర్శిస్తాడని ప్రశ్నించాడు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు పాలకాయల వెంకట్, బీసీ నాయకులు కోటిపల్లి వంశీ యాదవ్ పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్



ప్రజాశక్తి-తెనాలి : శాసనమండలి ఎన్నికలకు సంబంధించి పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను తహశీల్దార్ కెవి గోపాలకృష్ణ మంగళ వారం పరిశీలించారు. స్థానిక కొత్తపేటలోని డి ఇందిర మున్సిపల్ బాలికోన్నత పాఠశాల, గంగానమ్మపేటలోని తోట కూర సుబ్బారావు నాయుడు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూత్ లను ఆయన పరిశీలించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా, వెంటిలేషన్ వంటి సదుపాయాలను పాఠశాల ఉపాధ్యాయ బందం ద్వారా తెలుసుకున్నారు. ఆయన వెంట ఆర్ ఐ వి జాన్, సీనియర్ అసిస్టెంట్ ఎస్ జగన్ మోహన్ రావు సిబ్బంది ఉన్నారు.

జాబ్ మేళాలో 103 మంది విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్యను రూపుమాపడానికి ఉద్యోగమేళాలను నిర్వహిస్తున్నామని గుంటూరు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి ప్రణయ్ అన్నారు. మంగళవారం మంగళగిరి పట్టణంలోని వి టీ జ్ ఎమ్ అండ్ ఐ వి టి డిగ్రీ కళాశాల లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా ఉపాధి కార్యాలయం సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో జాబ్ మేళా జరిగింది. ఈ జాబ్ మేళకి కేజే సిస్టం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హెచ్ ఐ హెచ్ ఆర్ సొల్యూషన్ లిమిటెడ్, వే టు న్యూస్, కురకు ఫైనాన్షియల్ సర్వీసెస్, అపోలో ఫార్మసీ కంపెనీలు పాల్గొన్నారు. ఈ జాబ్ మేళాలో ఐదు కంపెనీలకు గాను 210 మంది నిరుద్యోగులు హాజరవగా 103 మంది ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో కాలేజీ సెక్రటరీ వి తాతారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ జి నాగేశ్వరరావు, ఏపీ ఎస్ ఎస్ డి సి ప్లేస్మెంట్ ఎగ్జిక్యూటివ్ పి ఈశ్వరరావు, యు ఎస్ డి ఓ షేక్, మహమ్మద్ రఫీ, కోఆర్డినేటర్ శ్రావణి పాల్గొన్నారు.

ఆన్‌లైన్ దరఖాస్తులకు గడువు పెంపు

ప్రజాశక్తి - తాడికొండ

ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో 2024-25 సంవత్సరమునకు గాను వివిధ విభాగాలలో ఎం.ఎస్సి, ఎం.టెక్, పిహెచ్డి ప్రోగ్రామ్ సీట్ల భర్తీ కొరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు అక్టోబర్ 10 తేదీ వరకు పొడిగించడమైనదని రిజిస్ట్రార్ డాక్టర్ జి రామచంద్రరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను సమర్పించి, హార్డ్ కాపీను వ్యక్తిగతంగా గాని లేదా పోస్ట్ ద్వారా గాని అక్టోబర్15 తేదీ సాయంత్రం 4.గంటలకు రిజిస్ట్రార్, ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, పరిపాలన విభాగం, లాం, గుంటూరు- 522 034 చిరునామాకు అందజేయవలసినదిగా అయన కోరారు. మరిన్ని వివరములు కొరకు విశ్వవిద్యాలయ వెబ్సైట్ సందర్శించవలసినదిగా కోరారు.



ఎన్‌కెసి ఎయిడెడ్ పాఠశాల పూర్వ విద్యార్థుల వితరణ

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : స్థానిక యడ్లలింగయ్య కాలనీ ఎన్‌కెసి ఎయిడెడ్ పాఠశాల విద్యార్థు లకు 1979-80 బ్యాచ్‌కు చెందిన టెన్త్ పూర్వ విద్యార్థులు మంగళవారం జామెంట్రీ బాక్సులు, పుస్తకాలు, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయణి ఎన్ అరుణ కుమారి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు వీటిని అందజేశారు. వారిని హెచ్‌ఎం, ఉపాధ్యాయని ఎంవి పుష్పరాణి అభినందించారు.



200 మందికి క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఎపి సాయం

ప్రజాశక్తి - మంగళగిరి

ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన జీవనోపాధి కోల్పోయిన చేనేత ఉపవృత్తుల వారికి క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం మంగళగిరి ఆటోనగర్‌లో గల వీవర్స్ శాల వద్ద బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిసి ఏపీ జాయింట్ సెక్రెటరీ బి సుజాత మాట్లాడుతూ వర్షాల వలన జీవనోపాధి కోల్పోయిన వారి కుటుంబాలను ఆదుకోవడానికి ఈ సహాయం చేస్తున్నామని, 200 మందికి పంపిణీ చేసినట్లుగా తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పోతినేని శ్రీనివాసరావు, నందం అబద్దయ్య, దామర్ల రాజు, కే అంకమ్మరావు, హ్యాండ్లూమ్ ఏడి వనిజకుమారి, సీసీ ఏపీ ట్రెజరర్ డి శైలజ, సభ్యులు డి పద్మ, వై పద్మజ, ఎస్ శశి, ఆర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

మిట్టపల్లి ఇంజనీరింగ్ కళాశాలలో

కృత్రిమ మేధస్సు- ప్రయోజనాలపై గెస్ట్ లెక్చర్

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఆధునిక ప్రపంచంలో కృత్రిమ మేధస్సుతో అనేక విజయాలు సాధించవచ్చని డాక్టర్ పివి నాగంజనేయులు తెలిపారు. మంగళవారం మిట్టపల్లి ఇంజినీరింగ్ కళాశాలలో కృత్రిమ మేధస్సు- జాతీయ విద్యావిధానంపై గెస్ట్ లెక్చర్ నిర్వహించారు. ముఖ్య అతిధిగా నాగంజనేయులు ప్రసంగించారు. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ప్రాముఖ్యతను వివరించారు. దీని ద్వారా పలు రంగాల్లో అవివర్తనాలను ఎలా సాధించవచ్చో విద్యార్థులకు దైనందిన జీవితంలో ఎలా వినియోగించుకో వాలన్నదాని వివరాలు తెలిపారు. జాతీయ విద్యావిధానంలో ముఖ్యాంశాలను విద్యార్థులతో చర్చించారు. ఈ విధానం ద్వారా విద్యారంగంలో కలిగే మార్పులను, ఇంజినీరింగ్ విద్యలో వచ్చిన మార్గదర్శ కాలను కూడా వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ గోపి కృష్ణ మాట్లాడుతూ ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించి, ప్రస్తుత పోటీ ప్రపం చంలో ముందం జలో నిలిపేందుకు సహాయ పడతాయని తెలియజేసారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ ఎం.బి. వి సత్యనారాయణ, కళాశాల ఏఓ సి హెచ్. శ్రీనివాసర రావు, వివిధ విభాగాధిపతులు సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర పీవీ నాగంజనేయులు



పుస్తకాలు పంపిణీ చేసిన స్నేహ హస్తాలు ఫౌండేషన్

ప్రజాశక్తి - చేబ్రోలు : కొత్త రెడ్డిపాలెం మండల పరిషత్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు స్నేహ హస్తాలు ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మంగళవారం పుస్తకాలు పంపిణీ చేశారు. పుస్తకాలను పంపిణీ చేసిన అనంతరం ఎంఇఒ ఆర్ సుబ్బారావు ప్రసంగించారు. పేద విద్యార్థుల కోసం నోట్ పుస్తకాలు, స్టేషనరీ, ప్రతి సంవత్సరం ఫౌండేషన్ తరపున అందిస్తున్న చైర్మన్లు ఎంవి రావు , కూరపాటి శివరాంలను ఈ సందర్భంగా ఎంఇఒ అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీంద్రబాబు మాట్లాడుతు రూ.15వేలు విలువైన సామాగ్రిని అందజేశారని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కోఆర్డినేటర్ కరీముల్లా, ఉపాధ్యాయులు కొక్కిలిగడ్డ రాంబాబు , విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్దేశిత ప్రదేశాల్లోనే నిమజ్జనం చేయాలి

జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

ప్రజాశక్తి గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలో వినాయక నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి. ఎస్.సతీష్ కుమార్ తెలిపారు. నదీ పరివాహక ప్రాంతంలో నిర్దేశించిన ప్రదేశాల్లోనే నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేయాలని మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఎలాంటి ఘటనలకు తావులేకుండా ఉత్సవ కమిటీల దే పూర్తి బాధ్యత అని, ఇతర మతాల వారికి, గాని ట్రాఫిక్ గాని ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విగ్రహాల ఊరేగింపు సమయంలో నిమజ్జనానికి వెళ్లే వారు మద్యం సేవించడం కానీ, శాంతి భద్రతలకు భంగం కలిగించడం చేయరాదని అటువంటి వారిని గుర్తించి వారిపై తగిన విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా సాంస్కృతిక కార్యక్రమాల పేరిట అశ్లీల నృత్యాలు, రికార్డింగ్ డాన్సులు, డీజేలు వంటివి జరపినట్లయితే అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పి తెలిపారు.

ఇంటిగ్రేటెడ్ నానో టెక్నాలజీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ నానో టెక్నాలజీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విభాగాధిపతి ఆచార్య వి. రవి కుమార్ తెలిపారు. 3వ విడత వెబ్ ఆప్షన్లు, రిజిస్ట్రేషన్ కోసం www.OAMDC.AP.GOV.IN లో ఈనెల 11వ తేదీ నుంచి 14వ వరకు చేసుకోవాలని సూచించారు. ఇంటర్ ఎంపిసి/బైపిసి కోర్సులో ఉత్తీర్ణత సాధించిన వారు ధరఖాస్తుకు అర్హులని తెలిపారు. ప్రవేశాలు పొందిన విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజు రీయింబర్స్ మెంట్, యునివర్సిటీ నిబంధనల ప్రకారం హాస్టల్, లైబ్రరీ సౌకర్యాలు ఉంటాయని పేర్కొన్నారు. వివరాలకు 9491549853, 9966119781 ఫోన్ నెంబర్ లను సంప్రదించాలని సూచించారు.


అధికారులు స్వాధీనం చేసుకున్న ఎరువులు

రూ.13.68 లక్షల ఎరువులు స్వాధీనం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక ఏటుకూరు రోడ్డులో విఆర్‌ఎల్ పార్శిల్ సర్వీసు ద్వారా రవాణా అవుతున్న అనుమతులు లేని రూ.13.68 లక్షల విలువైన 6 వేల కిలోల ఎరువులను వ్యవసాయాధికారులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. 20.20.0, 28.28.0, 13.0.45, 0.0.52 రకాల ఎరువులు సరైన బిల్లులు లేకపోవటం, ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం ఫారం-యం, రాష్ట్రంలో అమ్మకానికి కావాల్సిన లైసెన్స్ లేకుండా ఆర్గానిక్ ఎరువుల పేరుతో అహుజా అనే పేరుతో రవాణా చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న ఎరువులపై జిల్లా వ్యవసాయాధికారి ఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు ఒ.సునీల్‌కుమార్, బి.గౌతం ప్రసన్న, జిల్లా కార్యాలయ సహాయకులు అశోక్ పాల్గొన్నారు.



ఆర్‌విఆర్ కళాశాల విద్యార్థులతో కలిసి డ్యాన్స్ చేస్తున్న చిత్ర నటీనటులు

ఆర్‌విఆర్‌లో ఉరుకు పటేల చిత్ర బృందం సందడి

ప్రజాశక్తి-గుంటూరు

యువతకు మంచి మార్గ నిర్దేశం చూపే సందేశాత్మక చిత్రాలను సినీపరిశ్రమ ప్రోత్సహించాలని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె.మద్దినేని పేర్కొన్నారు. మంగళవారం చౌడవరంలోని ఆర్‌విఆర్ కళాశాలను చిత్రబృందం సందర్శించి విద్యార్థులతో కలిసి విజయోత్సవ సంబరాలతో సందడి చేశారు. సమాజంపై సినిమా ప్రభావం అధికంగా చూపుతుందని, దానిని దృష్టిలో ఉంచుకొని చిత్రదర్శక, నిర్మాతలు కుటుంబ కథనాంశాలతో పాటుగా యువతకు స్ఫూర్తినిచ్చే చిత్రాలను నిర్మించాలని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. నటీనటులు తేజుస్ కంచెర్ల, ఖుష్బు చౌదరి మాట్లాడుతూ పల్లెటూరి నేపథ్యంలో యువతకు మంచి సందేశాన్నిచ్చే కథాంశంతో సాగుతూ ఉత్సాహభరిత యాక్షన్, థ్రిల్లింగ్ సన్నివేశాలతో చిత్రీకరించిన ఈ సినిమా ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందడటం ఆనందంగా ఉందన్నారు. చిత్రబందం కళాశాల విద్యార్థులతో కలిసి నత్యం చేసి, సెల్ఫీలు దిగి ఉత్సాహంగా గడిపారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ నాయుడమ్మ స్మారక పురస్కార ప్రదానోత్సవం

శాస్త్ర సాంకేతిక రంగ నిపుణులను తెనాలికి పరిచయం చేసిన ఘనత నాయుడమ్మదే : పురస్కార గ్రహీత డాక్టర్ ప్రసన్నకుమార్

ప్రజాశక్తి-తెనాలి



నాయుడమ్మ పురస్కారంతో ప్రసన్నకుమార్‌ను సత్కరిస్తున్న మనోహర్, ఫౌండేషన్ బృందం

శాస్త్రసాంకేతిక రంగాల్లో ఎంతో ఖ్యాతి గడించిన డాక్టర్ యలవర్తి నాయుడమ్మ స్ఫూర్తిని దేశానికి అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక రామకృష్ణ కవి కళాక్షేత్రంలో మంగళవారం డాక్టర్ నాయుడమ్మ స్మారక పురస్కార ప్రధానోత్సవం ఫౌండేషన్ చైర్మన్ యడ్లపాటి రఘునాథబాబు అధ్యక్షతన జరిగింది. మంత్రి మనోహర్ చేతులమీదుగా ఎన్ఎల్‌సి ఇండియా లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మోటుపల్లి ప్రసన్నకుమార్‌కు నాయుడమ్మ పురస్కారాన్ని అందించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ నాయుడమ్మ అని, అదే స్థాయిలో ఆ పురస్కారాన్ని దక్కించుకున్న డాక్టర్ ప్రసన్న కుమార్ తెలుగు జాతి బిడ్డ కావటం మరింత గర్వకారణమన్నారు. గతంలో నాయుడమ్మ పురస్కారాన్ని డాక్టర శ్యామ్‌పిట్రోడాకు అందించిన క్రమాన్ని ఆయన గుర్తు చేశారు. సాంకేతికతపై మాట్లాడుతూ 2006లోనే తాను శాసనసభ డిజిటలైజేషన్‌కు ప్రాజెక్టు ప్రారంభించినట్లు చెప్పారు. తాజాగా జరిగిన క్యాబినెట్ సమావేశం కూడా పేపర్‌తో పనిలేకుండా జరిగిందని గుర్తు చేశారు. విండ్, సోలార్ పవర్ తరువాత గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు గురించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రస్తావించారని, ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోందన్నారు. నాయుడమ్మ పురస్కారంతో పాటు యంగ్ ఇన్నోవేటర్ పురస్కారాన్ని కూడా అందించాలని ఫౌండేషన్‌కు సూచించారు. పురస్కార గ్రహీత డాక్టర్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ దేశ ప్రగతి విద్యుత్ వినియోగం పైనే ఆధారపడి ఉంటుందన్నారు. భారత దేశం ఏడాదికి 1350 కిలోవాట్ అవర్స్ ఉపయోగిస్తే, అభివృద్ధి చెందిన అమెరికా 12,500 కిలోవాట్ అవర్స్ పరవ్ వనియోగిస్తుందన్నారు. మన దేశంపై ఇప్పుడు రెండు చాలెంజెస్ ఉన్నాయన్నారు. మొదటిది విద్యుత్ తలసరి వినియోగం పదిరెట్లు పెరగాలని, 2070నాటికి డీకార్బనైజేషన్, రెన్యూవబుల్ ఎనర్జీ నికర జీరో కావాలన్నారు. దీనిని సాధించాలంటే సైన్స్ అండ్ టెక్నాలజీ పాత్ర ఎంతో అవసరమన్నారు. ఆ దిశగా విజన్ డాక్యుమెంట్ అవసరమన్నారు. నాయుడమ్మ పురస్కారం అందుకోవటం మరువలేని అనుభూతిగా చెప్పారు. ఈ పురస్కారానిన ఎన్ఎల్‌సి టీమ్, తన సతీమణి రాధిక, కుటుంబ సభ్యులకు అంకితమన్నారు. సెంట్రల్ లెథర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఛీఫ్ సైంటిస్ట్ డాక్టర్ నాయుడమ్మతో పనిచేసిన సందర్భాన్ని గుర్తు చేశారు. ఆయన ఆశయ సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఎంతో సృజనాత్మకత ఉందని, దానిని సద్వినియోగం చేసుకునేలా సైన్స్ సెంటర్ ఏర్పాటు అనివార్యమన్నారు. రాజమండ్రిలో ఏర్పాటు చేస్తున్న సైన్స్ సెంటర్‌కు డాక్టర్ నాయుడమ్మ పేరు పెట్టాలని, అలాగే గుంటూరులో సైన్స్ సెంటర్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని మంత్రి మనోహర్‌ను సభావేదికపై కోరారు. ఫౌండేషన్ వైస్ చైర్మన్ కొత్త సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందించాలంటే సైన్స్ సెంటర్ ఏర్పాటు చేయాలని, ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. డాక్టర్ నాయుడమ్మ జీవిత చరిత్రపై నిర్వహించి వ్యాచసరచనలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కార్యదర్శి యలవర్తి పవన్‌కుమార్, సభ్యులు అంజన, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.


సభలో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

వరద బాధితుల రుణాలు రీషెడ్యూల్ చేయాలి

బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో వరద ముంపు ప్రాంతాల్లోని బాదితులకు సంబంధించిన అన్నిరకాల బ్యాంకు రుణాలు రీషెడ్యూల్ చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి బ్యాంకర్లకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలో ఇటీవల వచ్చిన వరదలను ప్రకతి వైపరీత్యంగా ప్రకటించటానికి ప్రత్యేక డిస్ట్రిక్ కన్సల్టేటివ్ కమిటీ(డీసీసీ)సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అగష్టు 30, 31 తేదీలలో 24 గంటల్లోనే దాదాపు 27 సెంటీమీటర్ల భారీ వర్షాలు కురవటం, కష్ణానదికి అత్యధికంగా 11.4 లక్షల క్యూసెక్కుల వరద నీరు రావటంతో 10 మండలాలు వరద ముంపునకు గురయ్యాయన్నారు. ముఖ్యంగా కష్ణా నదికి సమీపంలో ఉన్న కొల్లిపర, తుళ్ళూరు మండలాల్లో లంక గ్రామాలు వరద నీటిలో మునిగిపోయాయన్నారు. జిల్లాలో 82,500 ఎకరాలలో వ్యవసాయ పంటలకు నష్టం జరగటంతో పాటు, ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయని, పశువులు వరదనీటిలో కొట్టుకుపోవటం, చనిపోవటం జరిగిందన్నారు. చేనేత పరిశ్రమకు సంబంధించి రా మెటీరియల్ పాడైపోవటంతో పాటు, మగ్గాలు దెబ్బతిన్నాయని, చేపల వలలకు నష్టం జరిగిందన్నారు. ముంపు ప్రాంతాల్లోని నివాసాల్లోకి వరద నీరు వచ్చి నాలుగు రోజులు నిలిచి ఉండటం వలన పాక్షికంగా ఇళ్ళు దెబ్బతిన్నాయని, ఇంటిలో సామన్లు కొట్టుకుపోవటం, మంచాలు, పరుపులు, వాషింగ్ మిషన్లు, ఫ్రిడ్జ్‌లు పాడైపోయాయన్నారు. చిరు, వీధి వ్యాపారుల వాహనాలు, ఆటోలు, కార్లు సైతం వరద ముంపునకు కొట్టుకుపోవటం, పాడైపోవటం జరిగిందన్నారు. ముంపు ప్రాంతాల్లో పునరావాస, సహాయ చర్యలు పర్యవేక్షించేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించిన సమయంలో బాధితులు వరద వలన చాలా నష్టం జరిగిందని పంటలకు, చిరు వ్యాపారాలకు, ఇతర అవసరాలకు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు చెల్లింపుల్లో ఇబ్బందులు పడాల్సి వస్తుందని కొంత సమయం కావాలని కోరటం జరిగిందన్నారు. జిల్లాలో వరద ముంపు వలన జరిగిన నష్టం ప్రకారం ప్రకారం ప్రకతి వైపరీత్యంగా ప్రకటిస్తూ ప్రత్యేక డీసీసీ సమావేశం తీర్మానించటం జరుగుతుందన్నారు. అందువలన బాధితుల పంట రుణాలు, స్వల్పకాలిక రుణాలు, వివిధ పథకాల ద్వారా స్వయంసహాయక సంఘాలకు, ఎంఎస్ఎంఈలకు ఇచ్చిన రుణాలను ఆర్బీఐ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం ఎటువంటి అదనపు వడ్డీ లేకుండా బ్యాంకులు రీషెడ్యూల్ చేయాలన్నారు. వరద బాధితులకు సంబంధించిన పీఎంజెజెబీవై, పీఎంఎస్బీవై, వాహనాల ఇన్సూరెన్స్, ఇంటి రుణాల తదితర క్లైయిమ్ బ్యాంకర్లు సత్వరమే పరిష్కరించాలన్నారు. వరద వలన వీకర్ సెక్షన్స్‌కు చెందిన ప్రజల చిరు వ్యాపారాలు, జీవనోపాధులకు నష్టం జరిగినందున తిరిగి వారు వ్యాపారాలు ప్రారంభించేందుకు అవసరమైన రుణాలు అందించేందుకు బ్యాంకర్లు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ఎం.జవహర్, నాబార్డు డీడీఎం శరత్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, జిల్లా ఉద్యానశాఖ అధికారి రవీందర్, డీఆర్డీఏ పీడీ హరిహరనాథ్, వివిధ బ్యాంకుల ఎగ్జిక్యూటివ్‌లు, కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్ నాగలక్ష్మీ